# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 6, జూన్ 2024 | 16 పేజీలు


## నకిలీ విత్తనాలు, ప్రభుత్వ నిషేధిత గడ్డిమందు సీజ్

- వ్యవసాయానికి, రైతులకు నష్టం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు
- నకిలీ విత్తనాలు అమ్మితే పిడి యాక్ట్ నమోదు చేస్తాం
- ఎస్పీ రాహుల్ హెగ్డే

8లో...





# ఉత్కంఠ రేపుతున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఫలితం...

- తీన్మార్ మల్లన్న వర్సెస్ ఏనుగు రాకేష్ రెడ్డి
- కొనసాగుతున్న ఎమ్మెల్సీ ఉప ఎన్నిక కౌంటింగ్
- భారీగా నమోదవుతున్న చెల్లని ఓట్లు
- మొదటి ప్రాధాన్యత ఓట్లలో 20వేల ఓట్ల ఆధిక్యంలో తీన్మార్ మల్లన్న
- రెండో స్థానంలో పోటీ ఇస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి



నల్లగొండ అర్బన్, ప్రభాతవార్త : సార్వత్రిక ఎన్నికల ఫలితాలు ముగిసాయి. తెలంగాణలో మరో వరంగల్ - ఖమ్మం - నల్లగొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల ఫలితం ఉత్కంఠ రేపుతోంది. బుధవారం ఉదయం 8 గంటల నుండి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికకు సంబంధించి ఓట్ల లెక్కింపు నల్లగొండలోని దుప్పలపల్లి వేర్ హౌసింగ్ గోదాములో కౌంటింగ్ ప్రక్రియను ఎన్నికల సంఘం ప్రారంభించింది. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేగా జనగామ నుంచి పల్లా రాజేశ్వర్ రెడ్డి ఎన్నికవడంతో తన పట్టభద్ర ఎమ్మెల్సీ పదవిని వదులుకోవడంతో ఉప ఎన్నిక అనివార్యంగా మారింది. గత నెల 27వ తేదీన నియోజకవర్గ పరిధిలోని 12 జిల్లాల్లో పోలింగ్ నిర్వహించారు.


దీంతో ఇక్కడ నిర్వహించిన ఎన్నికల బరిలో బీర్ఎస్ పార్టీ నుంచి ఏనుగుల రాకేశ్ రెడ్డి, కాంగ్రెస్ తరపున తీన్మార్ మల్లన్న, బీజేపి నుంచి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి పోటీ పడ్డారు. ప్రస్తుతం మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు కొనసాగుతుండగా తీన్మార్ మల్లన్న 20 వేల ఓట్ల ఆధిక్యంల్లో ఉన్నారు. రెండో స్థానంలో బీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్‌రెడ్డి కొనసాగుతున్నారు.

వివరాలు 16 పేజీలో...

# గులాబీకి గుండు సున్నా

- పుంజుకుంటామంటున్న బీఆర్ఎస్ నాయకత్వం
- గెలుపుతో కాంగ్రెస్ శ్రేణుల్లో జోష్
- మెజార్టీలో మొదటి రెండు స్థానాల్లో నిలిచిన హుజూర్‌నగర్, కోదాడ
- మంత్రి ఉత్తం, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి అభినందనల వెల్లువ
- దేశంలో మెజార్టీ సాధనలో ఏడవస్థానంలో నిలిచిన రఘువీర్ రెడ్డి
- మొదటిసారిగా లోక్‌సభలో అడుగిడనున్న రఘువీర్, చామల
- రెండో స్థానంతో సరిపెట్టుకున్న బీజేపీ


వివరాలు 2 లో..



ప్రభాతవార్త, సూర్యాపేట: లోక్‌సభ ఎన్నికల ఫలితాలు బీఆర్ఎస్ పార్టీకి తీవ్ర నిరాశను కలిగించాయి. పది నుంచి 12 స్థానాల్లో గెలుస్తామని ధీమాతో ఉన్న పార్టీ అగ్ర నాయకత్వం ఫలితాల అనంతరం ఆలోచనలో పడింది. గెలుపు ఓటమి సహజమని తిరిగి పంచుకుంటామని పార్టీ నేతలు అంటున్నారు. రాష్ట్రంలో 17 స్థానాల్లో ఒక్కచోట కూడా గెలుపొందలేదు. మెదక్‌లో గెలుస్తామని ఆశించినప్పటికీ అక్కడ కూడా ఎదురుదెబ్బ తగిలింది. దీంతో గులాబీ పార్టీ గుండు సున్నాకు పరిమితమైంది. 12 స్థానాల్లో గెలిపిస్తే ప్రధానమంత్రి అవుతానని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పలు సభల్లో పేర్కొన్న సంగతి తెలిసింది. దేశంలో ప్రాంతీయ పార్టీల హవా కొనసాగుతుందని బీఆర్ఎస్‌కు 12 సీట్లు ఇస్తే ప్రధానమంత్రిని అవుతానని, ప్రజలంతా ఆశీర్వదించాలని కేసీఆర్ కోరారు. ఒక్క సీటు కూడా గెలవకపోవడంతో ఫలితాలు అనంతరం బీఆర్ఎస్ శ్రేణులు ఒకరి మొహం ఒకరు చూసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. పలుచోట్ల బీఆర్ఎస్ ఓట్లు బీజేపీ షిఫ్ట్ కావడంతోనే బీఆర్ఎస్ నష్టపోగా బీజేపీ లాభపడిందని ప్రచారం జోరుగా సాగుతుంది.

- నిద్రావస్థలో జోగుతున్న అధికార యంత్రాంగం
- లబోదిబో మంటున్న ప్లాట్ల విక్రయేతలు
- మరిపడగలో ఉద్రిక్తత వాతావరణం
- పోలీసు స్టేషన్‌కు చేరిన పంచాయతీ





# నిషేధ ఆజ్ఞల బోర్డులను ధ్వంసం చేస్తున్న రియాల్టర్‌లు



గుండాల, ప్రభాతవార్త : అనధికారిక వెంచర్లను నిర్వహించడమే కాకుండా అమాయక ప్రజలకు కుచ్చుటోపి పెడుతున్న రియలేస్టేట్ వ్యాపారులపై కొరడా జులుపించాల్సిన అధికార యంత్రాంగం నిద్రావస్థలో జోగుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. గుండాల మండలం మరిపడగ గ్రామంలో కొంతమంది రియలేస్టేట్ వ్యాపారులు సర్వే నెంబర్ 121 నుంచి 149 వరకు గల భూముల్లో ఫామ్ ల్యాండ్ ముసుగులో అనధికారిక వెంచర్లను నిర్వహిస్తూ అటు ప్రభుత్వ ఆదాయానికి, ఇటు అమాయక ప్రజలకు కుచ్చుటోపీ పెడుతున్న వైనంపై ఇటీవల ప్రభాతవార్త అధికార యంత్రాంగం మేల్కొనే తరుణంలో ప్రత్యేక కథనాలను ప్రచురించిన విషయం పాఠశాలకు విధితమే. ఈ వార్త కథనాల పట్ల స్పందించిన జిల్లా కలెక్టర్ సంబంధించి వెంచర్లపై సమగ్రమైన విచారణ జరిపి స్పష్టమైన నివేదికలు అందించాలని జిల్లా పంచాయతీ అధికారులకు స్పష్టమైన ఆదేశాలను జారీ చేశారు.


2వ పేజీలో...


# గులాబీకి గుండు సున్నా

మొదటి పేజీ తరువాయి

లోక్ సభ ఎన్నికల నోటిఫికేషన్ జారీ కాకముందు నుంచే బీఆర్ఎస్ కరువు సమస్య, రైతుల సమ్యలను ప్రధాన ఎజెండాగా తీసుకొని ప్రజల్లోకి వెళ్లింది. బస్సు యాత్రలు, రోడ్ షోలు నిర్వహించింది. ప్రజలను జాగృతం చేసింది. ప్రజల స్పందన చూసి మెజార్టీ స్థానాల్లో గెలుస్తామని ఆశించిన బీఆర్ఎస్‌ను ప్రజలు ఆదరించినట్లుగా కనిపించలేదు. ఫలితాల్లో మెజార్టీని పరిశీలిస్తే బీఆర్ఎస్ మూడో స్థానంలో నిలిచింది. పార్టీ గ్రాఫ్ పడిపోయినట్లుగా స్పష్టం అయ్యింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని రెండు లోక్సభ స్థానాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు మూడో స్థానంలో నిలిచారు. బీజేపీ రెండో స్థానంతో సరిపెట్టుకుంది. నల్లగొండలో కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్ రెడ్డికి 7,84,337 ఓట్లు రాగా, బీజేపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డికి, 2,24,432 ఓట్లు వచ్చాయి. బీఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డికి 2,18,417 ఓట్లు వచ్చి మూడో స్థానంలో నిలిచారు. అదేవిధంగా భువనగిరి లోక్సభ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి కిరణ కుమార్ రెడ్డికి 6,29,143 ఓట్లు రాఆ బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్‌కు 4,06,973 ఓట్లు వచ్చాయి. బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్‌కు 2,56,187 ఓట్లు వచ్చి మూడో స్థానంలో నిలిచారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రెండు స్థానాల్లో బీఆర్ఎస్ మూడో స్థానంలో నిలవగా బీజేపీ రెండవ స్థానానికి ఎగబాకింది. భువనగిరిలో బీజేపీ గెలుస్తామని ఆశించినప్పటికీ పోలింగ్ సమయం దగ్గర పడేసరికి పరిస్థితులన్నీ కాంగ్రెస్‌కు అనుకూలంగా మారాయి. అక్కడ సీపీఎం అభ్యర్థి పోటీ చేసినప్పటికీ అంతగా ప్రభావం చూపలేదు. దీంతో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు తేలికయింది. భువనగిరి లోక్సభ నియోజకవర్గ పరిధిలో ఏడు సెగ్మెంట్లు ఉన్నాయి. కాంగ్రెస్ అభ్యర్థి కిరణ కుమార్ రెడ్డికి మునుగోడు నియోజకవర్గంలో 1,08,667 ఓట్లు వచ్చాయి. అధిక మెజార్టీ ఇచ్చిన నియోజకవర్గంగా మునుగోడు నిలిచింది. ఆ తర్వాత తుంగతుర్తి నియోజకవర్గం నుంచి 1,03,087 ఓట్లు వచ్చి ఆ తర్వాత స్థానాన్ని నిలుపుకుంది. రెండు నియోజకవర్గాల ఎమ్మెల్యేలు రాజగోపాల్ రెడ్డి, సామేలు అత్యధిక మెజార్టీ వచ్చేందుకు ఎంతగానో కృషి చేశారు. నల్లగొండ లోక్సభ స్థానంలో ఏడు సెగ్మెంట్లు ఉన్నాయి. మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న హుజూర్నగర్ నియోజకవర్గంలో 1,33,198 ఓట్లు కాంగ్రెసన అభ్యర్థి రఘువీర్ రెడ్డికి వచ్చాయి. హుజూర్నగర్ అత్యధిక మెజార్టీ ఇచ్చిన మొదటి స్థానంలో నిలిచింది. ఆ తర్వాత కోదాడ నియోజకవర్గంలో నుంచి 1,25,472 ఓట్లు రాగా రెండవ స్థానంలో నిలిచింది. ఈ క్రమంలో మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిని పార్టీ నాయకులు, శ్రేణులు అభినందించారు. వ్యూహాత్మకంగా పనిచేయడంల వల్లే భారీ మెజార్టీ సాధించుకోగలిగామని అన్నారు. రఘువీర్ రెడ్డి 5,59,905 ఓట్ల మెజార్టీతో గెలుపొంది దేశంలో భారీ మెజార్టీతో గెలుపొందిన ఏడవ వ్యక్తిగా నిలిచారు. రఘువీర్ రెడ్డికి పోలైన మొత్తం ఓట్లలో 33.50శాతం హుజూర్నగర్, కోదాడ నియోజకవర్గాల నుంచి పోలయ్యాయి. ఇండోర్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థి శంకర్ లల్వాని 11,75,082 ఓట్ల మెజార్టీతో గెలుపొంది మొదటి స్థానంలో నిలిచారు. ధూ బ్రీ నియోజవకర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థి రగ్బీలు హుస్సేన్ 10,12,476 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. విదిష నియోజకవర్గ నుండి బీజేపీ అభ్యర్థి శివరాజు సింగ్ చౌహాన్ 8,21,408 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. నవ సారి నియోజకవర్గం నుండి బీజేపీ అభ్యర్థి సి ఆర్ పాటిల్ 7,73,551 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. గాంధీనగర్ నియోజకవర్గం నుండి బీజేపీ అభ్యర్థి అమిత్ షా 7,44,716 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. డైమండ్ హర్బర్ నియోజకవర్గం నుండి టీఎంసీ అభ్యర్థి అభిషేక్ బెనర్జీ 7,10,930 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఆ తర్వాత నల్లగొండ అభ్యర్థి రఘువీర్ రెడ్డికి 5.59 లక్షల మెజార్టీ సాధించి దేశంలో అతిపెద్ద మెజార్టీ సాధించిన ఏడవ వ్యక్తిగా రికార్డు పొందారు. భారీ మెజార్టీ సాధించేందుకు కృషి చేసిన పార్టీ శ్రేణులు అందరికీ మంత్రి ఉత్తం, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. రఘువీర్ రెడ్డి గెలుపు పట్ల హర్షం ప్రకటించారు. ఇది ఇలా ఉండగా నలగొండ, భువనగిరి నుంచి గెలుపొందిన కాంగ్రెస్ అభ్యర్థులు మొదటిసారిగా లోక్సభలో అడుగుపెడుతున్నారు. ఇరువురు మొదటిసారిగా ఎన్నికైన సంగతి తెలిసిందే. చామల కిరణ కుమార్ రెడ్డి 2,22,170 ఓట్ల మెజార్టీతో గెలుపొంది లోక్సభలో తన వాయిస్ వినిపించనున్నారు. ప్రజలు ఎంతో నమ్మకంతో, విశ్వాసంతో గెలిపించినందున లోక్‌సభలో చర్చించి పరిష్కారానికి కృషి చేసే దిశగా కిరణ్ కుమార్ రెడ్డి కృషి చేయనున్నారు. ఇది ఇలా ఉండగా గెలుపొందిన కాంగ్రెస్ అభ్యర్థులు అభివృద్ధి లక్ష్యంగా ముందుకెళ్లాలని నిర్ణయించుకోగా, బీఆర్ఎస్ మాత్రం ప్రజల పక్షాన నిలబడి సమస్యల పరిష్కారానికి పోరు సాగిస్తామని, సమస్యలపై ప్రభుత్వాలను నిలదీస్తామంటున్నారు. లోక్సభ ఫలితాలు నిరాశను కలిగించినప్పటికీ ఫీ నిక్స్ పక్షి మాదిరిగా తిరిగి పుంజుకుంటామని పార్టీ శ్రేణులు ఆత్మవిశ్వాసాన్ని కోల్పోవద్దని, అధైర్య పడవద్దని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ శ్రేణులకు ధైర్యాన్ని ఇచ్చారు. భవిష్యత్తు బీఆర్ఎస్ దేనని ఆయన అన్నారు.

# నిషేధ ఆజ్ఞల బోర్డులను ధ్వంసం చేస్తున్న రియాల్టర్లు















మొదటి పేజీ తరువాయి

జిల్లా కలెక్టర్ల ఆదేశాల మేరకు డివిజనల్ పంచాయతీ అధికారి క్షేత్రస్థాయిలో పర్యటించి ఫాం ల్యాండ్ ముసుగులో అనధికారిక వెంచర్లను నిర్వహిస్తున్న భూములను ఎటువంటి వెంచర్లను నిర్వహించకుండా సదరు భూములను క్రయ విక్రయాలు నిర్వహించవద్దంటూ నిషేధ ఆజ్ఞలతో పేర్కొంటూ బోర్డులు ఏర్పాటు చేయాలని స్థానిక అధికారులను ఆదేశించారు. స్థానిక పంచాయతీ అధికారులు సదరు ఫాం ల్యాండ్ వెంచర్లలో ఎటువంటి క్రయవిక్రయాలు జరుపవద్దంటూ ఏకంగా నిషేధ ఆజ్ఞ బోర్డులు ఏర్పాటు చేసిన సదరు రియలేస్టేట్ వ్యాపారులు సంబంధిత అధికారులతో లోపాయికారికంగా చేతులు కలిపి నిషేధ ఆజ్ఞ బోర్డులను ధ్వంసం చేయడమే కాకుండా ఆనవాళ్ళు లేకుండా చెరిపి వేశారు. ఇదిలా ఉండగా ... ఫాం ల్యాండ్ వ్యవహారంలో అనధికారిక వెంచర్లను నిర్వహించడమే కాకుండా నిషేధ ఆజ్ఞలు కలిగిన సీలింగ్ భూములను సైతం ఆక్రమించుకుని అమాయక ప్రజలకు ప్లాట్లను విక్రయిస్తున్నారన్న ఆరోపణలు లేకపోలేదు. కాగా .. గతంలో ఫాం ల్యాండ్ ముసుగులో ఏర్పాటు చేసిన వెంచర్లలో క్రయవిక్రయాలు జరిపిన ప్లాట్ల మధ్యలో గల రహదారులను, హద్దులను ధ్వంసం చేయడమే కాకుండా అప్పు, సప్పు చేసి కొనుగోలు చేసిన ప్లాట్ల విక్రయేతలకు శఠగోపం పెట్టడమే కాకుండా అనధికారిక వెంచర్ల బోర్డులనే తిప్పేస్తున్న సంఘటనలు అధిక యంత్రాగాన్ని కుదిపివేశాయి. ఇటు ప్రభుత్వ ఆదాయానికి, అటు అధికార యంత్రంగం ఏర్పాటు చేసిన నిషేధ బోర్డుల ధ్వంసం చేయడంతో పాటు ప్రభుత్వం నిషేధించిన సీలింగ్ భూములను సైతం ఆక్రమించుకుని ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కుతున్న అక్రమ వెంచర్లపై ఏ మేరకు కొరడా ఝులిపిసుతారో వేచిచూడాల్సిందే.

# ఎమ్మెల్యే కుంభంను కలిసిన బీబీనగర్ నేతలు



**బీబీనగర్, జూన్ 5 ప్రభాతవార్త :** భువనగిరి ఎంపీగా చామల కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపులో కీలక పాత్ర పోషించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిని ఆయన స్వగృహంలో బుధవారం జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ స్థాయి సంఘం చైర్మన్, జెడ్పీటిసి గోళి ప్రణీత పింగల్‌రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గోళి పింగల్‌రెడ్డి, పోచోళ్ల శ్యామ్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు సుర్కంటి సత్తిరెడ్డి, సింగిల్‌విండో వైస్ చైర్మన్ గడ్డం బాలక్రిష్ణ, నారగోని మహేష్‌గౌడ్, తువల్లి కొండల్‌రెడ్డి, బద్దం వాసుదేవరెడ్డి, పింగల్ అన్న సేవాదల్ టీం కాసుల రఘునందన్‌గౌడ్, ఎండి.మోయిన్, తుమ్మల నర్సింహారెడ్డి, కాసుల అజయ్‌కుమార్‌గౌడ్, సోమ్ శివ తదితరులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.

# కృష్ణవేణి విద్యార్థిని ప్రతిభ

**హాలియా, ప్రభాతవార్త, జూన్ 5:** హాలియా మున్సిపాలిటీలోని కృష్ణవేణి పాఠశాలకు చెందిన విద్యార్థిని కె.యామిని నీట్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభను కనబరిచింది. రాష్ట్ర స్థాయిలో 97 శాతం పర్సంటేజీతో 720 మార్కులకు గాను 610 మార్కులను సాధించి ఎమ్‌బీబీఎస్‌లో సీటును సాధించింది. ఈసందర్భంగా పాఠశాల చైర్మన్ నిమ్మల లక్ష్మారెడ్డి విద్యార్థిని సన్మానించి పుష్పగుచ్ఛం అంద జేసి అభినందించారు. అనంతరం అయన మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో అందించే నాణ్యమైన విద్యతో ఇలాంటి ఫలితాలు సాధించవచ్చన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.



# శివాలయ ప్రథమ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి

*హాలియా, ప్రభాతవార్త, జూన్ 5:*

అనుముల మండలం హజారీగూడెం గ్రామంలోని శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ సమేత మల్లీఖార్జునస్వామి దేవాలయ ప్రథమ వార్షికత్సవ కార్యక్రమంలో నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి, హాలియా మున్సిపాలిటీ చైర్‌పర్సన్ యడవల్లి అనుపమనరేందర్‌రెడ్డిలు బుధవారం పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి శివాయలంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం అలయ కమిటీ నిర్వాహాకులు ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. అదే విధంగా బుసిరెడ్డి పౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి సహాకారంతో మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అనుముల మండల పార్టీ అధ్యక్షులుకుందూరు వెంకట్‌రెడ్డి, కాకునూరి నారాయణ, పిల్లి అంజనేయులు, చింతల చంద్రారెడ్డి, దేవాలయ చైర్మన్ మన్నె కృష్ణమూర్తి, కుంటిగొర్ల శ్రీనివాస్, నాగెండ్ల మట్టారెడ్డి, నాగెండ్ల శ్రీనివాస్‌రెడ్డి, కెవీరెడ్డి, అలయ కమిటీ నిర్వాహాకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

**అభయాంజనేయస్వామి అలయంలో ఎమ్మెల్యే పూజలు :** అనుముల మండలం నాయుడుపాలెం వెంకటేశ్వరస్వామి క్యాంప్‌లో అభయాంజనేయస్వామి దేవాలయ వార్షికోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుందూరు



జైవీర్‌రెడ్డి బుధవారం పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం మహాఅన్నదానకార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్‌పర్సన్ యడవల్లి అనుపమనరేందర్‌రెడ్డి, మండల అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి, సీనియర్ నాయకులు కాకునూరి నారాయణగౌడ్, రావుల చినబిక్షం, రావుల శ్రీనివాస్, రావుల రాంబాబు, పిల్లి అంజనేయులు, చిరంజీవి, సూర్యరావు, సత్యనారాయణ, శ్రీను, వీర్రాజు, మూర్తి, త్రీమూర్తులు, శ్రీనివాస్, సుబ్బారావు, వెంకటరమణ, రాంబాబు, సూర్యనారాయణ, శ్రీహరి, రామకృష్ణ, శివయ్య, సూరిబాబు, వెంకన్నబాబు, దొరబాబు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత సమాజం కోసం పాటుపడాలి

*చౌటుప్పల్, జూన్ 5 ప్రభాతవార్త*



ప్లాస్టిక్ రహిత సమాజ స్థాపన కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని దివీస్ సంస్థ ఉపాధ్యక్షులు ఎస్.రామకృష్ణ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకల్లో భాగంగా బుధవారం పరిశ్రమ ఆవరణలో కలిసి ప్లాస్టిక్ నిషేదంపై ఇహెచ్ఎస్ డిపార్ట్‌మెంట్ ఉద్యోగులతో ఆయన సామూహికంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్ల వాడకంను తగ్గించాలని, సమాజంలో విరివిగా మొక్కలను నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో దివీస్ జనరల్ మేనేజర్ పెండ్యాల శ్రీనివాస్, జి.బాల కిషోర్, పెండ్యాల సుధాకర్, ఇన్విరాన్‌మెంట్ డిపార్ట్‌మెంట్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ డివి.రాఘవేంద్రరావు, వివిధ విభాగాల అధికారులు, సంస్థ ఉద్యోగులు, సిఎస్ఆర్ ఇంచార్జీ వల్లూరి వెంకటరాజు తదితరులున్నారు.

# జూనియర్ అడ్వకేట్ల సమస్యలను పరిస్కరించేందుకు నిరంతర కృషి

: రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జనార్ధన్

*చౌటుప్పల్, జూన్ 5 ప్రభాతవార్త*



బార్ అసోసియేషన్ సభ్యుల సమస్యల పరిష్కారం కోసం పాటుపడుతున్నామని తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యులు దుస్స జనార్ధన్ తెలిపారు. బుధవారం చౌటుప్పల్ బార్ అసోసియేషన్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా బార్ కౌన్సిల్ సభ్యుల సమస్యలపై ఆరా తీశారు. జూనియర్ అడ్వకేట్లకు ప్రభుత్వం ఇస్తామనటువంటి ఆర్థిక సహాకారాన్ని సాధించేందుకు కృషి చేస్తామన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే వెల్ఫేర్ స్కీమ్‌ల మీద కృషి చేస్తామన్నారు. నూతనంగా వచ్చిన న్యాయ చట్టాల పుస్తకాలను చౌటుప్పల్ బార్ అసోసియేషన్ ప్రతినిధులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అద్యక్షులు ఊడుగు శ్రీనివాస్‌గౌడ్, కార్యదర్శి రాపోలు వేణు, సహాయ కార్యదర్శి జల్లా రమేష్, ఉపాధ్యక్షులు తాడూరి పరమేష్, మహిళా ప్రతినిధి అల్లి స్వాతి, న్యాయవాదులు బాల్యం వెంకటాచలపతి, ఎస్సార్ భిక్షపతి, వాకిటి నర్సింహారెడ్డి, బడుగు శ్రీకాంత్, జంగయ్య, శ్రీశైలం, రాఘవేంద్ర, ఎండి.ఖయ్యూం పాషా, జ్యోతి, శ్రీకాంత్ తదితరులున్నారు.

# సోమనాథ క్షేత్రంలో అఖండ మహా మృత్యుంజయ యజ్ఞం

*చౌటుప్పల్, జూన్ 5 ప్రభాతవార్త*

చౌటుప్పల్‌లోని శ్రీ సోమనాథ క్షేత్రంలో మాస శివరాత్రి సందర్భంగా అఖండ మహా మృత్యుంజయ యజ్ఞంను బుధవారం నిర్వహించారు. ప్రత్యేక పూజల్లో మన్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు సందగళ్ల విజయ సతీష్‌గౌడ్, బొడిగె అరుణ బాలక్రిష్ణగౌడ్, క్షేత్ర కమిటీ సభ్యులు బడుగు నర్సిహా, వేముల నర్సింహా, సుభాష్, గట్టు ప్రభాకర్, ఈవ్వరయ్య, కృష్ణమూర్తి, రవీందర్, గణేష్, సులోచన, యమున, అమృతమ్మ, లలిత పాల్గొన్నారు.



# గ్రామ స్థాయిలో టిడిపిని మరింత బలోపేతం చేయాలి : బడుగు లక్ష్మయ్య

*చౌటుప్పల్, జూన్ 5 ప్రభాతవార్త*



స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపిని మరింత బలోపేతం చేసి గెలుపే లక్ష్యంగా ముందుకు సాగనున్నట్లు టిడిపి నియోజకవర్గ ఇంచార్జీ, మండల అద్యక్షులు బడుగు లక్ష్మయ్య అన్నారు. బుధవారం స్థానిక బిఎంఆర్ స్మారక భవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 20 నుంచి వారం రోజుల పాటు మండలంలోని ప్రతి గ్రామంలో గ్రామశాఖల సమావేశాలను ఏర్పాటు చేసి బూతు స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడం కోసం ప్రత్యేక సమావేశాలను ఏర్పాటు చేశామన్నారు. ప్రతి కార్యకర్త సమావేశాలను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో వాల్ పోస్టర్లను ఆవిస్కరించారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వర్కాల వెంకటేశం, నల్ల పర్వతాలు యాదవ్, రఘుపతి, బొమ్మిరెడ్డి మల్లారెడ్డి, సుంకరి జంగయ్య, తడక కోటేశ్వర్, పోలోజు గోవిందాచారి, ముత్యాల పాపిరెడ్డి, సిలివేరు రాజు, గుర్రం నర్సింహా తదితరులున్నారు.

## నేరాలు-దారుణాలు

# నేలపట్ల, లింగోటం గ్రామాల్లో విద్యుత్ మోటార్ వైర్ల చోరీ

*చౌటుప్పల్, జూన్ 5 ప్రభాతవార్త*





వ్యవసాయ సాగు సమయం ఆకస్నమౌతున్న తరుణంలో వ్యవసాయ బావుల వద్ద గుర్తు తెలియని వ్యక్తులు మోటార్‌లకు చెందిన విద్యుత్ సర్వీసు వైర్లను అపహారించుకెళ్తూ హాల్‌చల్ సృష్టిస్తున్నారు. తాజాగా మండలంలోని ఎస్.లింగోటం, నేలపట్ల గ్రామాల్లోని వ్యవసాయ బావుల వద్ద మోటార్లకు ఉన్న కాపర్ సర్వీర్ వైర్లను భారీ ఎత్తున గుర్తు తెలియని వ్యక్తులు అపహారించుకెళ్లారు. దీంతో సదరు రైతులు లబోదిబోమంటూ విలపిస్తున్నారు. తీవ్ర కరువుతో అల్లాడుతున్న రైతున్నలకు విద్యుత్ వైర్ల చోరీతో ఆర్థిక భారంగా మారిందని, చోరీకి పాల్పడుతున్న దుండగులను గుర్తించి రైతులకు రక్షణ కల్పించాలని పలువురు రైతులు కోరుతున్నారు.

# ప్రమాదకరంగా కోతకు గురైన కల్వర్టు రోడ్డు

*సంస్థాన్‌నారాయణపురం, జూన్ 5 ప్రభాతవార్త*



సంస్థాన్‌నారాయనపురం మండలం గుడిమల్కాపురం గ్రామ శివారులో నారాయణపురంకు వెళ్లే ప్రధాన రహదారిపై స్మశాన వాటికల వద్ద ఉన్న బ్రిడ్జీ వద్ద వర్షపు నీటితో కోతకు గురైంది. గత కొద్ది రోజుల క్రితం కురిసిన వర్షాలకు కోతకు గురి కాగా ఇటీవల కురుస్తున్న వర్షాలకు ప్రమాదకరంగా మారింది. ఈ బ్రిడ్జీ నారాయణపురం, చండూరు, మునుగోడు ఇతర ప్రాంతల నుంచి చౌటుప్పల్‌కు వచ్చే ప్రయాణికలుకు వారధిగా ఉంది. పెను ప్రమాదం చోటు చేసుకోకముందే కోతకు గురైన కల్వర్టును వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని మండల వాసులు కోరుతున్నారు.

# యువతి అదృశ్యం

– కేసు నమోదు

*హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 5 ప్రభాతవార్త*



యువతి అదృశ్యమైన సంఘటన హుజూర్‌నగర్ పట్టణంలో చోటు చేసుకుంది. ఎస్ఐ ముత్తయ్య తెలిపిన వివరాల ప్రకారం హుజూర్‌నగర్ పట్టణంలోని సీతారాంనగర్ కాలనీకి చెందిన ఆస్మా (20) జూన్ 1వ తేదీ ఇంట్లో ఎవరికీ చెప్పకుండా వెళ్లిపోయి తిరిగి రాలేదని, తల్లి మొఘల్ పర్విన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# చామలకు శుభాకాంక్షలు తెలిపిన గుడివంశీధర్‌రెడ్డి

**లింగాలఘణపురం, జూన్ 5 ప్రభాతవార్త :**

సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి రెండులక్షలకు పైగా మెజార్టీ సాధించడంపట్ల లింగాలఘణపురం జడ్పీటీసీ గుడివంశీధర్‌రెడ్డి శుభాకాంక్షలు తెలియచేసినట్లు తెలిపారు. బుధవారం చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని హైదరాబాద్‌లో జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డితోపాటు జూబ్లీహిల్స్ కాంగ్రెస్‌నేత వంశీకృష్ణతో కలిసి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు అందించినట్లు తెలియచేశారు.

# నేటి నుంచి బడిబాట

*నడిగూడెం,జూన్5, ప్రభాతవార్త :*

నేటి నుంచి ఈ నెల 19 వరకు బడిబాటలునిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఈ మేరకు ప్రభుత్వం షెడ్యూల్‌ను ఖరారు చేసింది. రోజుకో కార్యక్రమాన్ని చేపట్టేలా షెడ్యూల్ ప్రకటించారు. జిల్లాలో 1,239 పాఠశాలలు ఉన్నాయి. 2024 -2025 విద్యాసంవత్సరంలో ప్రభుత్వం పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు గాను బడిబాటను నిర్వహిస్తున్నారు. విద్యార్థుల సంఖ్య పెంచేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి అన్ని శాఖలను భాగస్వామ్యం చేసేలా కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దేందుకు బడిబాట ఎంతగానో తోడ్పడనుంది. ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకు బడిబాట నిర్వహిస్తారు. రోజుకో కార్యక్రమంలో భాగంగా ఇంటింటి సర్వే చేపట్టి విద్యార్థులను గుర్తించి విద్యాశాఖ రిజిష్టర్‌లలో పిల్లల వివరాలను నమోదు చేస్తారు. గ్రామ సమాఖ్య సంఘాలతో సమావేశాలు నిర్వహించి కార్యక్రమ అమలుపై చర్చిస్తారు. గ్రామాల్లో ర్యాలీలు చేపడతారు. కరపత్రాల పంపిణీతో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తారు. అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి ఐదు సంవత్సరాలు నిండిన పిల్లలను పాఠశాలల్లో చేరేలా చర్యలు చేపడతారు. గ్రామసభలు నిర్వహించి బడిబాట ఉద్దేశాన్ని తెలియజేస్తారు. ఈ నెల 12న పాఠశాలలు పునఃప్రారంభం కానున్నాయి. పాఠశాలలను ఆకర్షణీయంగా తీర్చిదిద్ది పండుగ వాతావరణంలో పాఠశాలలను ప్రారంభించనున్నారు. అదేవిధంగా మూతపడ్డ పాఠశాలలను తెరిపించి విద్యార్థులను నమోదు చేయనున్నారు. విద్యార్హతలు ఉండి చదువుకోలేని పరిస్థితి ఉన్నవారిని గుర్తించి పాఠశాలల్లో చేర్పించనున్నారు. చేరిన వారి వివరాలను విద్యాశాఖ ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు. బడిబాట కార్యక్రమం విజయవంతానికి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అధికారులు, ప్రజాప్రతినిధులు సహకరించాలని విద్యాశాఖ అధికారులు కోరుతున్నారు.




## బీజేపీ శ్రేణుల సంబురాలు

*నడిగూడెం,జూన్5, ప్రభాతవార్త :*



కేంద్రంలో మూడవసారి బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు కానున్న నేపథ్యంలో మండల కేంద్రమైన నడిగూడెంలో బుధవారం బీజేపీ నాయకులు, కార్యకర్తలు సంబురాలను నిర్వహించారు. నరేంద్రమోడీ మూడవసారి ప్రధాన మంత్రి అయి హ్యాట్రిక్ సాధించబోతున్నారని అన్నారు. ఈ సందర్భంగా విజయోత్సవ ర్యాలీ నిర్వహించి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ ఇంచార్జ్, రాష్ట్ర నాయకురాలు బండారు కవిత అమరేందర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు దున్న సతీష్, ఉపాధ్యక్షుడు లతీఫ్, కార్యదర్శి మేకల నాగరాజు, నాయకులు శోభారాణి, పరబ్రహ్మాచారి, మల్సూర్, పాపయ్య, వీరన్న, సైదులు, గోపాల్‌రెడ్డి, గాంధీ, ఉపేందర్, రామకృష్ణ, భిక్షమ్మరెడ్డి, గోపిరెడ్డి, గురువయ్య, నాగమణి, గౌరమ్మ, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## కులగణన తరువాతే ఎన్నికలు నిర్వహించాలి

*నడిగూడెం,జూన్5, ప్రభాతవార్త :*

స్థానిక సంస్థల ఎన్నికలను కులగణన తరువాతనే నిర్వహించాలని పలు బీసీ సంఘాల నాయకులు కోరుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో బీసీలకు ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం కులగణన చేపట్టాలని అన్నారు. రిజర్వేషన్‌లను కూడా 42 శాతం అమలు చేసేలా చూడాలన్నారు. రాష్ట్రంలో 136 కులాల అధ్యక్షులతో ముఖ్యమంత్రిని కలిసి విన్నవించేందుకు బీసీ సంఘాలు సిద్ధమవుతున్నాయి. కులగణన చేయకపోతే ఉద్యమించేందుకు వెనకాడమంటున్నారు. ఎంతోమంది బీసీలు పోటీ చేసేందుకు అర్హత ఉండి కూడా అవకాశం లేక వెనకపడిపోవాల్సిన పరిస్థితి నెలకొంటుందని అన్నారు. వెంటనే కులగణనను ప్రారంభించి ఆ తరువాత స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## నకిలీ విత్తనాలను కొనుగోలు చేయవద్దు

*నడిగూడెం,జూన్5, ప్రభాతవార్త :*

జిల్లాలో అక్కడక్కడ నకిలీ విత్తనాల అమ్మకాలు, కొనుగోలు జరుగుతున్న నేపథ్యంలో జాగ్రత్త పడాలని వ్యవసాయ శాఖ, పోలీసు శాఖ అధికారులు కోరుతున్నారు. ఈ మేరకు మండలంలో రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. విత్తనాల దుకాణాలను ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తున్నారు. నకిలీ విత్తనాల భారిన పడకుండా రైతులను చైతన్యవరుస్తున్నారు. ఎవరైనా విడిగా విత్తనాలను అమ్మేందుకు వచ్చిన క్రమంలో పోలీసులకు సమాచారం అందజేయాలని సూచిస్తున్నారు. కొనుగోలు చేస్తున్న విత్తనాలకు రసీదులు తప్పనిసరిగా తీసుకోవాలని రైతులకు సూచిస్తున్నారు. వానాకాలం సీజన్ ప్రారంభం కావడంతో రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. ముఖ్యంగా వరి, కంది, పెసర, వేరుశెనగ, పత్తి పంటల సాగుకు సమాయత్తం అవుతున్నారు. ఈ క్రమంలో నకిలీ విత్తనాల భారిన పడకుండా అధికారులు రైతులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నారు. మండలంలో రెవెన్యూ, వ్యవసాయ, పోలీసు శాఖ అధికారులతో బృందాన్ని ఏర్పాటు చేసి నకిలీ విత్తనాలను అరికట్టేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

## క్యాన్సర్ బాధితునికి ఆర్థిక సహాయం

*అనంతగిరి ప్రభాతవార్త:*



జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఎమ్మెల్యేగా గెలిచిన సందర్భంగా మండల పరిధిలోని గొండ్రియాల గ్రామంలో క్యాన్సర్‌తో బాధపడుతున్న మేక గోపికి రూ.5000 ఆర్థిక సహాయాన్ని జనసేన పార్టీ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తోట నవీన్, కిషోర్, గోపి, వినోద్, పాపారావు, జానీ పాషా, టీవీ రాజు తదితర జనసైనికులు పాల్గొన్నారు.

## సంతాపం తెలిపిన మాజి జడ్‌పిటిసి

**నార్కట్‌పల్లి, జూన్ 5 ప్రభాతవార్త**



పట్టణ కేంద్రానికి చెందిన తేళ్ళ శ్రవణ్ అనారోగ్యంతో అకాల మరణం చెందగా ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు మాజి జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్.వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఆయన వెంట స్థానిక నాయకులు జాల సైదులు, వేముల నర్సింహ్మ, జెనిగె కనకయ్య, తొలుసూరి నర్సింహ్మ తదితరులు ఉన్నారు.

## గ్రామ వెలుగు నాట్యమండలి నూతన కమిటీ ఎన్నిక

**-అధ్యక్ష కార్యదర్శులుగా మొగిలిచర్ల త్యనారాయణ, సారిక పెద్ద రామయ్య**





**మునగాల ప్రభాతవార్త:** మునగాల మండల పరిధిలోని రేపాల గ్రామానికి చెందిన రచయిత కళాకారుడు గ్రామ వెలుగు నాట్య మండలి వ్యవస్థాపకులు కోదాటి లక్ష్మీ నరసింహారావు స్థాపించిన గ్రామ వెలుగు నాట్య మండలి నూతన అధ్యక్ష, కార్యదర్శులను పాలకవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఇరువురు మాట్లాడుతూ.. కేవెల్ నరసింహారావు స్థాపించిన గ్రామ వెలుగు నాట్య మండలాన్ని గ్రామ ప్రజలకు అంకితం చేసి కళాకారులను తీర్చి దిద్దిన ఘనత కేవెల్ నరసింహారావుదే అన్నారు. గ్రామ వెలుగు నాట్యమండలి ద్వారా నూతన కళాకారులను ప్రోత్సహించి గ్రామ వెలుగు నాట్య మండలాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు. గ్రామం వెలుగు నాట్య మండలి కళాకారులు పాల్గొన్నారు.

## కోణం ఫౌండేషన్ ఆధ్వర్యంలో పర్యావరణ దినోత్సవం

**కట్టంగూర్,జూన్ 5,ప్రభాతవార్త** కట్టంగూరు మండల కేంద్రంలోని రైతు వేదిక భవనం నందు బుధవారం కోణం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు జరిగాయి. ప్రపంచ పర్యావరణ దినోత్స వాన్ని పురస్కరించుకొని నిర్వహించిన ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్త డాక్టర్ మమత ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. వ్యవసాయరంగం అత్యంత ప్రాధాన్యత కలిగిన విభాగముగా ప్రతి ఒక్కరూ గుర్తు ఎరగాలని ఆమె పేర్కొన్నారు. పత్తిపంటలో సస్యరక్షణ చర్యలు,సుస్థిర వ్యవసాయం, చీడపీడల నిర్వహణ, పోషకాల యాజమాన్యం, అధిక సాంద్రత పద్ధతులను అవలంబిస్తూ విత్తనాలను విత్తుకోవడం ద్వారా ఎక్కువ దిగుబడులను సాధించు కోవచ్చునన్నారు. వర్షాకాలం ప్రారంభంలో పత్తి పంటలకు వచ్చే చీడపీడలు మరియు నిర్వహణ యాజమాన్య పద్ధతులు, వాతావరణం యొక్క ప్రాముఖ్యతను వివరించుటకు కోణం ఫౌండేషన్ ప్రతినిధులు ఎల్లవేళలా అందుబాటులో ఉండడం అభినందనీయమన్నారు. కోణం ఫౌండేషన్ ప్రోగ్రాం మేనేజర్ బియ్యాని మహేష్ మాట్లాడుతూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న వ్యవసాయం, విద్య, వైద్యం, ఉపాధి కల్పన వంటి అంశాలను వివరించారు. సంబంధించి వారు చేస్తున్న కార్యక్రమాలు గురించి రైతులకు వివరించడం జరిగింది. వ్యవసాయంలో ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో ఆధునిక పద్ధతులను ఉపయోగిస్తూ నూతన విధానాల ద్వారా ఏ విధంగా అధిక దిగుబడులు సాధించవచ్చు అన్నారు. తన సొంత ఊరికి మేలు చేయాలన్న తపనతో కోణం సందీప్ నెలకొల్పి నిర్వహిస్తున్న కోణం ఫౌండేషన్ కార్యక్రమాలు కట్టంగూర్ లో చేపట్టడం గర్వించదగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సిబ్బంది నరేష్, అంజయ్య, పరశురాములు,రైతులు నరసింహ, యాదగిరి పాల్గొన్నారు.



# ప్రజల విజయం

*నడిగూడెం,జూన్5, ప్రభాతవార్త :*

నల్గొండ లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరురఘువీర్‌రెడ్డి గెలుపు ప్రజల విజయం అని ఎంపీపీ యాపాకుల జ్యోతిమధుబాబు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూతుకూరి వెంకట్‌రెడ్డి అన్నారు. భారీ మెజార్టీతో గెలిపించిన ప్రజలకు వారు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో ప్రతి కార్యకర్త రఘువీర్‌రెడ్డి గెలుపుకు కృషి చేసి 10,500ల మెజార్టీని మండలం నుంచి వచ్చేలా చూశారని అన్నారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి ప్రత్యేక దృష్టి సారించి రఘువీర్‌రెడ్డి గెలుపు విషయంలో ప్రధాన పాత్ర పోషించారని అన్నారు. భారీ మెజార్టీ సాధించడంలో హుజూర్‌నగర్, కోదాడ మొదటి రెండు స్థానాల్లో గెలిచాయని అన్నారు. మంత్రిఉత్తమ్‌కుమార్‌రెడ్డి వ్యూహాత్మకంగా వ్యవహరించి అఖండ విజయానికి కారణం అయ్యారని అన్నారు. కాంగ్రెస్ గెలుపుకు కృషి చేసిన కార్యకర్తలకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## బురద మయంగా ప్రధాన రహదారి

*మునగాల ప్రభాతవార్త:*



బురదమయంగా ప్రధాన రహదారి మారిన సంఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది. వివరాల్లోకెళ్తే స్థానిక గణపవరం క్రాస్ రోడ్‌లో మునగాల నుండి గణపవరం వెళ్లే రహదారి మధ్యలో గుంట ఏర్పడి నీరు నిలవడంతో బురదమయంగా మారిందని ప్రజలు వాపోతున్నారు. ఈ రహదారిపై రెండు మూడు మండలాల 40 గ్రామాల ప్రజలు నిత్యం వివిధ అవసరాలకు వెళ్తూ వస్తుండడం జరుగుతుంది. ఇది ఇలా ఉంటే రహదారిపైనే మండల పరిషత్ అధికారులు ప్రజా ప్రతినిధులు నిత్యం చూసి చూడనట్టు వ్యవహరించడం గమనార్హం. డ్రైనేజీ లేకపోవడం వల్ల రహదారిపై ఈ పరిస్థితి ఏర్పడిందని పలువురు తెలుపుతున్నారు. రద్దీగా ఉన్న ఈ ప్రదేశంలో ఇలాంటి పరిస్థితి ఏర్పడటం అగమ్య గోచరంగా ఉందన్నారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధికారులు చొరవ చూపి సమస్య పరిష్కారం కోసం కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# పర్యావరణ పరిరక్షణ సమిష్టి బాధ్యత నల్లగొండ జిల్లా డివిజనల్ మేనేజర్ సుశీల్ కుమార్ సింగ్

నల్లగొండ, ప్రభాతవార్త, ప్రతినిధి: మానవాళి మనుగడకు పర్యావరణ పరిరక్షణ అత్యంత కీలకమనీ, ఈ అంశంలో అందరూ సమిష్టి బాధ్యత వహించాలని భారత ఆహార సంస్థ నల్లగొండ డివిజనల్ మేనేజర్ సుశీల్ కుమార్ సింగ్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సంస్థ ప్రాంగణంలో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పచ్చదనాన్ని పెంపొందించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. ఇబ్బడి ముబ్బడిగా వాడుతున్న రసాయన ఎరువుల వల్ల భూసారం గణనీయంగా తగ్గి, మృత్తికా క్రమక్షయం జరిగి, లోతట్టు ప్రాంతాల్లో వరదలు వంటి వైపరీత్యాలు సంభవిస్తున్నాయని, వాటి నివారణకు ప్రతి పౌరుడు తన వంతుగా మొక్కలు నాటాలని ఆయన సూచించారు. ఆ విషయంలో సంస్థ కృషిని తెలియజేస్తూ, భారత ఆహార సంస్థ గోదాముల్లో పచ్చదనాన్ని నిరంతరాయంగా పర్యవేక్షిస్తూ, పరిరక్షిస్తున్నమని ఆయన తెలిపారు. అంతేగాక, సంస్థ కార్యకలాపాల్లో ఆకుపచ్చ పాదముద్ర (గ్రీన్ ఫూట్ ప్రింట్)ను పెంచేందుకు సంస్థలో పూల బొకెలకు బదులు మొక్కల పంపిణీని, చిరు ధాన్యాలు



ఉత్పత్తులను పెంపొందిస్తున్నమని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఉన్నతాధికారులు రఘుపతి, కెఎన్‌కె ప్రసాద్ మరియు ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.




## ఏపి ఎన్నికలలో కూటమి విజయం దేవరకొండలో టిడిపి శ్రేణుల సంబరాలు

దేవరకొండ, జూన్ 5, ప్రభాతవార్త:



ఆంధ్రప్రదేశ్‌లో సార్వత్రిక ఎన్నికలలో కూటమి భారీ విజయం సాధించడంతో మంగళవారం దేవరకొండ పట్టణంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు సంబరాలు ఎల్లలు దాటాయి. స్థానిక బస్టాండ్ వద్ద కోదాడ జడ్చర్ల జాతీయ రహదారిపై బాణాసంచా కాల్చి శుభాకాంక్షలు తెలిపారు. చంద్రాబాబు నాయుడు నాలుగోసారి ముఖ్యమంత్రి పదవిని చేపట్ట నుండడంతో దేవరకొండ నియోజకవర్గంలో ఉన్న టిడిపి పార్టీ శ్రేణుల్లో ఉత్తేజం ఉత్సాహం ఎగిసి పడింది. టిడిపి పార్టీ దేవరకొండ నియోజకవర్గం ఇంచార్జి వస్కుల కృష్ణయ్య నేతృత్వంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు టిడిపి పార్టీ జెండాలు చేత పట్టుకొని జై చంద్రాబాబు అంటూ నినాదాలు చేశారు. అనంతరం బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో సైకో పాలన పోయి సైకిల్ ప్రభుత్వం వచ్చిందన్నారు. చింతపల్లి మండల అధ్యక్షుడు ఉప్పల రమేష్, నేరేడుగొమ్ము మండల అధ్యక్షులు కోతి అమరేందర్‌రెడ్డి, దేవరకొండ పట్టణ అధ్యక్షులు గార్లపాటి శ్రీనివాస్, చందం పేట మండల అధ్యక్షులు బ్రహ్మచారి, పిఏపల్లి మండల అధ్యక్షులు సీతారం యాదవ్, దొడ్డి శ్రీను, జరుపుల జగన్, రామావత్ రాంబాబు నాయక్, వంశీ, శ్రీనివాస్, అనిల్, బోడియ, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## వేసవి శిక్షణ శిబిరాలను ఏర్పాటు అభినందనీయం



నల్లగొండ అర్బన్, జూన్ 5, ప్రభాతవార్త : వేసవి శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేయటం అభినందనాయమని ఎంఈఓ కత్తుల అరుంధతి పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని బోయవాడ హైస్కూల్లో జిల్లా బాల కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన వేసవి శిక్షణ ముగింపు కార్యక్రమంలో ఆమె పాల్గొని నృత్య శిక్షణ, టైలరింగ్, బ్యూటిషన్, తదితర శిక్షణలో ప్రావీణ్యం పొందిన విద్యార్థులకూ సర్టిఫికెట్లను అంద జేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవికాలంలో విద్యార్థులు తమ సమయాన్ని వృదా చేసుకోకుండా ఏదో ఒక శిక్షణలో ప్రావీణ్యం సంపాదించటం గొప్ప విషయం అన్నారు. బాలు మాస్టర్ మాట్లాడుతూ ఏప్రిల్ 25వ తేదీ నుండి జూన్ 2వ తేదీ వరకు జిల్లా బాల కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు వేసవి శిక్షణ శిబిరాన్ని నిర్వహించినట్లు తెలిపారు. దీనిలో మంచి ప్రావీణ్యం పొందిన వారికి అభినందనలు తెలపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా ప్రాంగణం మేనేజర్ అనిత, జిల్లా బాల కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి నినాదం కావాలి

నార్కట్‌పల్లి, జూన్ 5 ప్రభాతవార్త: పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి నినాదం కావాలని అందురు ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా మొక్కలను నాటాలని మహాత్మాగాంధి విశ్వ విద్యాలయం సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డా॥ప్రేమ్ సాగర్ అన్నారు. బుధవారం ప్రపంచ పరావరణ దినోత్సవం సందర్భంగా విశ్వవిద్యాలయం సైన్స్ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ యూనిట్ 2,3,4 విభాగాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 2024 సంవత్సరం ప్రధాన అంశం భూపు నరుద్ధరణ, ఎడారీకరణ నిలుపుదల మరియు కరువు పరిస్థితులను సమర్ధవంత ఎదుర్కొనే పద్ధతులు మొక్కలు నాటడంతో ముడిపడి ఉందని అన్నారు. ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటడంతో పాటు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని కోరారు. పర్యావరణ హానికర జీవనశైలి మానవాళితో పాటు సమస్త జీవకోటి సైతం ప్రమాదం అంచున ఉందన్న సత్యాన్ని గ్రహించాలన్నారు. కార్యక్రమ




అధికారులు మరియు అధ్యాపకులు కళాశాల ఆవరణలో మొక్కలను నాటారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా॥మద్దిలేటి , ప్రోగ్రాం ఆఫీసర్స్ జి.సుధాకర్, బి.వీరస్వామి , పి.శ్రీనివాస్ తదితర అధికారులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి రఘువీర్‌రెడ్డికి ఓటు వేసిన ఓటర్లకు, పార్టీ శ్రేణులకు ధన్యవాదాలు

ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్



**దేవరకొండ, జూన్ 05, ప్రభాతవార్త:** ఎంతో కష్టపడి నల్లగొండ కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి కుందూరు జైవీర్‌రెడ్డికి దేవరకొండ నియోజకవర్గం నుండి 59000 ఓట్ల అత్యధిక మెజర్టీని ఇచ్చి గెలిపించిన ఓటర్లకు ప్రత్యేకమైన ధన్యవాదాలు, అలాగే కష్టపడి పని చేసిన మా కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, ప్రతి గ్రామ నాయకులకు హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలిపినట్లు బుధవారం ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు.

# పెండింగ్ బకాయిలపై జూన్ 8న ధర్నా

నార్కట్‌పల్లి, జూన్ 5 ప్రభాతవార్త: పోరాటాల ఫలితంగా వచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని , కేంద్రంలో మోద ప్రభుత్వం నీరుగార్చి నిర్వీర్యం చేస్తుందని ఆ చట్టాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ఉపాధి కార్మికులపై ఉందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య కోరారు. పెండింగ్ బకాయిలను చెల్లించి ఉపాధి హామీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని. ప్రతి కుటుంబానికి 200 రోజుల పని కల్పిస్తూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 600 రూపాయలు దిన కూలి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బుధవారం మండల వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మండలంల ఎపిఒకు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోరాటాల ఫలితంగా వచ్చిన చట్టాలను కాపాడుకోడానికి కార్మికుల న్యాయమైన డిమాండ్లను తీరుస్తూ వారికి కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 8న నల్లగొండ డ్వామా కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్నట్లు , ధర్నాలో వ్యవసాయ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షుడు చెరుకు పెద్దులు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు చింతపల్లి బయ్యన్న, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి దండు నాగరాజు, మండల నాయకులు దండు శ్రీను పాల్గొన్నారు.



## శ్రవణ్ మృతి పట్ల సంతాపం

నార్కట్‌పల్లి, జూన్ 5 ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెందిన తేళ్ళ శ్రవణ్ అనారోగ్యంతో అకాల మరణం చెందారు. బుధవారం ఆయన మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెర్రిపోతుల భరత్ గౌడ్. శ్రవణ్ మృతి పట్ల సంతాపాన్ని తెలుపుతూ వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట నాయకులు సట్టు సత్తయ్య, రాధారపు భిక్షం, జెనిగ శంకర్, శ్రీపతి గణేష్, సొప్ప రాజు తదితరులు నివాళులు అర్పించారు.

## చిన్నారులను అంగన్వాడీ కేంద్రాలకు పంపాలి

...సూపర్వైజర్ జ్ఞానేశ్వరి

చింతపల్లి,5జూన్,(ప్రభాతవార్త):

తల్లిదండ్రులు తమ చిన్నారులను ప్రతి రోజు అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని విటి నగర్ సూపర్వైజర్ జ్ఞానేశ్వరి అన్నారు.చింతపలిన మండలం గొల్లపల్లి బిసి కాలనీ అంగన్వాడీ కేంద్రంలో బుధవారం అంగన్వాడీ బడి బాట కార్యక్రమం,పర్యావరణ దినోత్సవ వేడుకలను ఆమె ఆధ్వర్యంలో నిర్వ హించారు.ఈ సందర్భంగా సూపర్వైజర్ జ్ఞానేశ్వరి మాట్లాడుతూ 3సుండి 6 సంవత్సరాల లోపు పిల్లలను అంగన్వాడీ సెంటర్లలో చేర్పించాలని అన్నారు. పిల్లల బరువులను ప్రతి నెల తీయించాలని సూచించారు .అంగన్వాడీ కేంద్రాల ద్వారా సమతుల్య,నాణ్యమైన ఆహారం అందించడంతో పాటు నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని



అన్నారు.చిన్నారులతోపాటు బాలింతలు, గర్భిణీలు అంగన్వాడీ కేంద్రాలను ,మెడికల్ డిపార్టుమెంట్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని తగ్గించాలని,పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని మొక్కలు నాటాలని వివరించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు రజిత,వినోద, ఆయాలు రాణి, పద్మమ్మ,తల్లులు,పిల్లలు పాల్గొన్నారు.




## కరాటే బెల్టుల పంపిణి

చండూరు,5జూన్,(ప్రభాతవార్త):



చండూరు మున్సిపాలిటీ కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కరాటే మాస్టర్ నాగిళ్ల రమేష్ ఆధ్వర్యంలో బుధవారం కరాటే బెల్టుల పంపిణి కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న చండూరు మున్సిపాలిటీ చైర్మన్ తోకల చంద్రకళ వెంకన్న మాట్లాడుతూ విద్యార్థులకు కరాటే శిక్షణ చాలా అవసరమన్నారు.శిక్షణ ద్వారా ఆపద సమయంలో తమ ప్రాణాలను కాపాడుకోవచ్చన్నారు. అదేవిదంగా ఇతరులను సైతం ఈ కరాటే ద్వారా కాపడవచ్చని,ఆత్మస్థైర్యం పెంపొందు తుందని తెలిపారు.విద్యార్థి దశనుండే కరాటే శిక్షణ అలవర్చు కోవాలని సూచించారు. శిక్షణలో పాల్గొన్న అర్హులైన విద్యార్థులకు రెడ్, గ్రీన్, ఎల్లో బెల్టులను పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో చండూరు వార్కర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డా.నాగిళ్ల నరసింహ, కృష్ణవేణి విద్యాలయం కరస్పాండెంట్ గొట్టిపర్తి చంద్రశేఖర్,కరాటే మాస్టర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీసాయి సన్నిధి 17వ వార్షికోత్సవ వేడుకలు

..పిలిస్తే పలికే దైవంగా భక్తుల నమ్మకం

..శుక్రవారం ప్రారంభం కానున్న వార్షికోత్సవ వేడుకలు

...ఆలయ చైర్మన్ మంచికంటి ధనుంజయగుప్తా



చింతపల్లి,5జూన్,(ప్రభాతవార్త):

చింతపల్లి మండల కేంద్రంలో కొలువై పిలిస్తే పలికే దైవంగా భక్తుల హృదయాలలో కొలువదీరి మరో షిరిడిగా పిలవబడుతూ కోరిన కోర్కెలు తీరుస్తూ తెలంగాణ ఆంధ్ర రాష్ట్రాల ప్రజల ఆరాధ్యదైవంగా శ్రీ షిరిడి సాయిబాబా ఆలయం ఆధ్యాత్మిక పరిమళాలను వెదజల్లుతూ నిత్యం భక్తులను ఎంతో ఆకట్టుకుంటుంది.సమర్థ సద్గురు సాయినాథునిగా చింతపల్లి భక్త చింతామణిగా వెలసి 17 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శ్రీ సాయి సన్నిధి ఆలయంలో 17వ వార్షికోత్సవ వేడుకలు శుక్ర,శని ,ఆదివారాలు ముచ్చటగా మూడు రోజులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు ఎలాంటి ఆటంకాలు కలుగకుండా ఏర్పాట్లు పూర్తి చేశామని ఆలయ కమిటి మంచికంటి ధనుంజయ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన ఆలయ ప్రాశస్త్యాన్ని వివరిస్తూ,పూజా కార్యక్రమ వివరాలు ప్రకటనలో వెల్లడించారు.నాటినుండి నేటి వరకు ఆలయం దినదినాభివృద్ధి చెందుతూ భక్తులకు ఆధ్యాత్మిక కేంద్రంగా ఏర్పడిందని తెలిపారు.ఆలయం ప్రతి నిత్యం భక్తులతో కిటకిటలాడుతూ ఆలయం నిర్మించిన నాటినుండి నిత్య పూజలతో పాటు ప్రతి ఏడాది వార్షికోత్సవం రోజున వివిధ



దేవతామూర్తుల కళ్యాణ మహోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించడం ఆలయ సాంప్రదాయంగా మారిందన్నారు. ఆలయంలో శ్రీవెంకటేశ్వర స్వామి, శ్రీసీతారాములు, లక్ష్మీనరసింహ స్వామి,శ్రీ శైలం భ్రమరాంబిక మల్లిఖార్జున స్వామివార్ల కళ్యాణ మహోత్సవాలను అత్యంత వైభంగా నిర్వహిస్తుటామని తెలిపారు.అదేవిదంగా ఆలయంలో ప్రతి పౌర్ణమిరోజు శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామివారి వ్రతం,శ్రీ లలిత సహస్రనామ పారాయణం, సాయిబాబా సహస్రనామ పారాయణం జరుగుతూ ఉంటుందని వివరించారు.ఆలయంలో శ్రీ సీతారాములు, శివుడు, కృష్ణుడుల విగ్రహాలను కూడా ఏర్పాటు చేశారు.ప్రత్యేకించి ఆలయంలో ఏర్పాటు చేసిన మాట్లాడే బాబా రోబో విగ్రహం భక్తులను ఎంతగానో ఆకట్టుకోవడం విశేషం అన్నారు.వీటితోపాటు నిత్యాన్నదానం ప్రధానంగా ఆలయ కమిటి ఆధ్వర్యంలో శ్రీకృష్ణ గోకులంలో సుమారు 35 ఆవులను సంరక్షించడం జరుగుతుందన్నారు.ఈ నెల 7,8,9 తేదీలలో జరుగనున్న 17వ వార్షికోత్సవ వేడుకలకు ఆలయాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేసి వివిధ పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.అనంతరం ఘనంగా అత్యంత వైభవంగా సాయినాథుని శోభాయాత్ర నిర్వహించనున్నామని తెలిపారు.ప్రభుత్వం కల్పించిన ఉచిత బస్సు సౌకర్యాన్ని మహిళలు సద్వినియోగం చేసుకుని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని బాబా వారి తీర్థప్రసాదాలు స్వీకరించి బాబా కృపకు పాత్రులు కావాలని కోరారు.ఆలయ కమిటి ప్రత్యేక సౌకర్యాలను కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ధనుంజయ తెలిపారు.

## అబ్బయ్య మరణం పార్టీకి తీరనిలోటు

..బండ శ్రీశైలం

చండూరు/గట్టుప్పల,5జూన్,(ప్రభాతవార్త):



సిపిఎం గట్టుప్పల టౌన్ సభ్యులు కురుమతి అబ్బయ్య మరణం సిపిఎం పార్టీకి తీరని లోటని సిపిఎం జిల్లా సెక్రెటేరియట్ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు.గట్టుప్పల సిపిఎం పార్టీ గ్రామ శాఖలో చురుకైన పాత్రవహిస్తూ పార్టీ కార్యక్రమాలలో పాల్గొని ప్రజల పక్షాన సమస్యల పరిష్కారానికి జరిగే ప్రజా ఉద్యమాలలో ముందుండేవారన్నారు. ఆయన ఆశయ సాధనకోసం ప్రతి ఒక్క పార్టీ సభ్యుడు కృషి చేయాలని అన్నారు.కార్యక్రమంలో సిపిఎం గట్టుప్పల మండల కమిటి సభ్యులు కర్నాటి సుధాకర్,అచ్చిని శ్రీనివాస్,పార్టీ సీనియర్ నాయకులు ఎండి రబ్బాని, సిపిఎం గ్రామశాఖ కార్యదర్శి ఖమ్మం రాములు,వల్లూరి శ్రీశైలం,కర్నాటి తుకారాం,కర్నాటి యాదయ్య,పెద్దగాని నరసింహ,బొబ్బల చంద్రయ్య,ఖమ్మం అబ్బయ్య,నల్లవెల్లి భిక్షం,గోలి భిక్షం,మూసుకో బుచ్చిరెడ్డి,తదితరులు ఉన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

...ఎంపిడివో సుజాత

చింతపల్లి,5జూన్,(ప్రభాతవార్త):



పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని ఎంపిడివో సుజాత అన్నారు.బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం వేడుకల్లో భాగంగా చింతపల్లి మండలం వింజమూరు గ్రామ పంచాయతీ చిన్నంబాయికుంట తండాలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం నిర్వహించి చెట్లు నాటారు.అనంతరం పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించారు.పరిసరాల పరిశుభ్రత,నీటివృధా అరికట్టడం,నీటి యాజమాన్య పద్దతులు,అడవుల పెంపకం,కాలుష్య నియంత్రణ,ప్లాస్టిక్ వాడకం పట్ల కలిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం అధికారులు ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో ఏపివో శౌరిరెడ్డి, ఈసి సుమేర్,ఫీల్డ్ అసిస్టెంట్ అలివేలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సమిష్టి కృషితోనే పర్యావరణ పరిరక్షణ

: బివిపి సంస్కార్ కన్వీనర్ చినుకని యువరాజు

చౌటుప్పల్, జూన్ 5 (ప్రభాతవార్త)

సమిష్టి కృషితోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమౌతుందని భారత వికాస్ పరిషత్ కొమురంభీమ్ బ్రాంచ్ సంస్కార్ కన్వీనర్ చిలుకని యువరాజు అన్నారు. బుధవారం అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మున్సిపాలిటీలోని తంగడపల్లిలో భారత్ వికాస్ పరిషత్ కొమురంభీం బ్రాంచ్ ఆధ్వర్యంలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ గత నాలుగేళ్లుగా ఎండ తీవ్రత పర్యావరణ సమతుల్యత దెబ్బతిని జీవకోటికి పెనుప్రమాదంగా మారిందన్నారు. పరా ్యవరణ పరిరక్షణ కోసం విరివిగా మొక్కలను నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ అధ్యక్షులు చీకూరి వెంకటేశం, కార్యదర్శి నేదనూరి గణేష్, రాచమల్ల వెంకన్న, శ్రీశైలం, రమేష్ తదితరులున్నారు.




## వడదెబ్బపై అవగాహన

భీమదేవరపల్లి (ప్రభాతవార్త):

కొత్తపల్లి గ్రామంలో వడదెబ్బకు వంగర డాక్టర్ రెహమాన్ జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. బుధవారం వైద్యాధికారి రెహమాన్ ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ.. ఎండ తీవ్రత పెరుగుతున్నందున శరీర ఉష్ణోగ్రత పెరిగి తలనొప్పి నీటి శాతం కోల్పోవడం వలన మూత్రం పసుపు రంగులో మంటా రావడం పాక్షిక అపస్మారక స్థితిలో వెళ్లి లక్షణాలు కనిపిస్తాయి అన్నారు. వడదెబ్బకు గురైన వ్యక్తి వెంటనే నీడ ప్రదేశానికి వెళ్లాలని, చల్లని నీటితో శరీరాన్ని తుడవాలని, అన్ని సబ్ సెంటర్లలో ఏఎన్ఎం ఆశా కార్యకర్తలు వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఉచితంగా అందిస్తారని అన్నారు. వర్షాకాలంలో వచ్చే వ్యాధులను జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి ఎస్.దినేష్ కేర్ స్వామి, ఏఎన్ఎంలు స్వరూప పద్మ, విజయ శోభతో పాటు ఆశ కార్యకర్తలు, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పర్యావరణ ఉద్యమంలో భాగస్వాములమవుదాం

– ఎస్.కె.ఆరిఫ్ ఛైర్మన్ కమ్ జూనియర్ సివిల్ జడ్జి నకిరేకల్

*నకిరేకల్, జూన్ 5, ప్రభాతవార్త :*

మండల న్యాయసేవ కమిటీ ఆధ్వర్యంలో జూన్ 5న, ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా లీగల్ అవేర్నెస్ ప్రోగ్రామ్ ఏర్పాటుచేయనైనది. దీనిలో భాగంగా నల్లగొండ జిల్లా నకిరేకల్ కోర్డు ఆవరణలో జనవిజ్ఞాన వేదిక తెలంగాణ (జెవివి) ఎన్విరాన్మెంట్ ప్రొటక్షన్ ఫోరం (ఈపిఎఫ్) మున్సిపాలిటీ నకిరేకల్, సెషన్స్ కోర్టు నకిరేకల్ సంయుక్త ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమంల మరియు జడ్జి చేతుల మీదుగా జెవివి ముద్రించిన కరపత్ర ఆవిష్కరణ చేయనైనది. ప్రజలకు పర్యావరణం పట్ల అవగాహన కల్గిస్తూ, మనమంతా స్వచ్ఛంధ పర్యావరణ ప్రతినిధులుగా మరి వాస్తవ పరిస్థితులను ఆకలింపుచేసుకుంటూ పార్యవరణ సమస్యలను తగ్గించడంలో ఉపాయాలను ఆలోచిస్తూ మెరుగైన భవిష్యత్ కోసం పర్యావరణ పరిరక్షణ ఉద్యమంలో భాగస్వాముల మవుదామని జడ్జి పిలుపునిచ్చారు. ప్రపంచ పార్యవరణ దినోత్సవం నాడు నీటిని, భూమిని, గాలిని కలుషితం చేయం అని ప్రతిజ్ఞ చేయాలని మున్సిపాలిటీ కమీషనర్ శ్రీ బాలయ్య ప్రజలకు సూచించారు. బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పూజర్ల శంభయ్య, జనవిజ్ఞాన వేదిక



తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు కనుకుంట్ల విద్యాసాగర్, పర్యావరణ పరిరక్షణ వేదిక బాధ్యులు బి. సుధాకర్, వి. నగేష్, విక్రమ్, ప్యానల్ అడ్వకేట్స్, బార్ అసోసియేషన్ మెంబర్లు సైదులు, డి. సోమయ్య, ప్రకాశ్ రావు, మల్లయ్య, గోవిందరాజులు, శ్రీనివాస్ రెడ్డి, అక్కెనపల్లి వీరస్వామి కోర్టు సిబ్బంది, మున్సిపాలిటీ పర్యావరణ ఇంజనీర్ నాగరాజు, పోలీసు పర్సన్స్ పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ సామాజిక బాధ్యత



*చిట్యాల రూరల్, జూన్ 5, ప్రభాతవార్త:*

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కసారి సామాజిక బాధ్యత అని, పర్యావరణ పరిరక్షణతోనే జీవరాసుల మనుగడ కొనసాగుతుందని చిట్యాల మండల ఎన్ఆర్ఈజిఎస్ ఈసి జీడిమెట్ల మల్లేష్ అన్నారు. చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పర్యావరణ సమతుల్యత ఉంటేనే జీవరాశులు మనుగడ ఉంటుందన్నారు. మానవ మనుగడకు చెట్లు జీవనాధారమని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. చెట్లు ప్రాణాంతకమైన కార్బన్ డయాక్సైడ్‌ను పీల్చుకొని మానవాళికి ఎంతో ఉపయోగపడే ఆక్సిజన్ వాయువులను విడుదల చేస్తాయని తెలిపారు. అందుకే ప్రతీ ఒక్కరు చెట్లను నాటాలని, ఇతరులతో నాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి సిద్ది వీరసోమయ్య, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ మర్రి రమేష్, మేట్స్ ఊడుగుల లీలావతి, మర్రి అశోక్, ఉయ్యాల జగన్, వనసేవకురాలు రామేశ్వరి, చెరుకు యాదమ్మ, ఉయ్యాల మారయ్య, ఆవుల సరిత, ఉపాధి హామీ కూలీలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రేవంత్‌రెడ్డిని కలిసిన శ్రీశైలం ప్రజాపతి

*చిట్యాల రూరల్, జూన్ 5, ప్రభాతవార్త:*



చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి అరూరి శ్రీశైలం ప్రజాపతి బుధవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని హైదరాబాద్ లోని తన నివాసంలో భువనగిరి ఎంపి చామల కిరణ్ రెడ్డితో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో చామల కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా ఉన్న శ్రీశైలం ప్రజాపతిని సిఎం రేవంత్‌రెడ్డితో పాటు ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అభినందించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, యువజన నాయకులు పాల్గొన్నారు.

## నీట్ ఫలితాల్లో టైం పాఠశాల విద్యార్థుల ప్రతిభ

**హాలియా, ప్రభాతవార్త, జూన్ 5:**



నీట్ ఫలితాల్లో హాలియా మున్సిపాలిటీలోని టైం పాఠశాలకు చెందిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచారు. పాఠశాలకు చెందిన గీతాంజలి 720 మార్కులకు గాను 535, అంగోతు శ్రీకాంత్ 513 మార్కులను సాధించారు. ఈసందర్భంగా ప్రతిభ కనబరిచి ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను పాఠశాల యజమాన్యం నులక రవీందర్‌రెడ్డి, మంద నర్సిరెడ్డి, మంద నరేందర్‌రెడ్డి, పాఠశాల ప్రిన్సిగల్ కత్తి కోటిరెడ్డి, పాఠవాల యజమాన్యం విద్యార్థులను సన్మానించి పుష్పగుచ్చం అందజేసి అభినందించారు.

## పర్యావరణ పరిరక్షణ కోసం పాటుపడాలి : డా॥చినుకాని శివప్రసాద్

*చౌటుప్పల్, జూన్ 5 ప్రభాతవార్త*

జుప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సమాజానికి మిషన్ గ్రీన్ ఇండియా కార్యక్రమాన్ని పంతంగి గ్రామంలో బుధవారం ప్రారంబించినట్లు సహస్ర ఫౌండేషన్ ఛైర్మన్ డా॥చినుకాని శివప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మొక్కలను నాటారు. పార్యవరణాన్ని కాపాడేందుకు తమవంతు సహాయంగా ప్రజల్లో అవగాహన కల్పించేందుకు మిషన్ గ్రీన్ ఇండియా ద్వారా సహస్ర ఫౌండేషన్ ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చింతల శ్రీకాంత్, మలగ వేణు, సభ్యులు, వైద్య సిబ్బంది, సిహెచ్ఓ జ్యోతి తదితరులున్నారు.



## టిడిపి కూటమి గెలుపు పట్ల శ్రేణుల సంబురాలు

**చిట్యాల రూరల్, జూన్ 5, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ శాసనసభ, పార్లమెంట్ ఎన్నికల ఫలితాలలో తెలుగుదేశం పార్టీ కూటమి అఖండ విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ చిట్యాల మండలంలోని వెలిమినేడు, గుండ్రాంపల్లి గ్రామాల్లో టిడిపి నాయకులు మంగళవారం రాత్రి బాణాసంచా కాల్చి మిఠాయిలు పంపిణీ చేసి సంబురాలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బత్తుల వెంకటేష్‌గౌడ్, సీమ లింగయ్య, లోడె సైదులు గౌడ్, చిన్నం శ్రీను, అంతటి నరేష్ గౌడ్, ఆవుల రాము, పబ్బు శివ, పబ్బు నర్సింహా, చిన్నం శివ, లోడె బన్నీ, తదితరులు పాల్గొన్నారు.




## రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రత్యామ్నాయ పార్టీ బిజెపియే

*చిట్యాల, జూన్ 5, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీకి ధీటుగా 8 స్థానాల్లో భారతీయ జనతా పార్టీ గెలుపొందడం హర్షణీయమని పార్టీ రాష్ట్ర నాయకుడు కూనూరు సంజయ్ దాస్‌గౌడ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ వంద రోజుల పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని ఈ ఎన్నికలు రెఫరెండం అన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఆరు గ్యారెంటీల పేరుతో తెలంగాణలో అధికారంలోకి వచ్చిన అధికార పార్టీ ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందన్నారు. భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్‌కు ఓట్లు వేసిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. నకిరేకల్ నియోజకవర్గంలో ఒక్క ప్రజా ప్రతినిధి కూడా పార్టీకి లేకున్నా 59వేల పైచిలుకు ఓట్లు బిజెపి పడ్డాయని తెలిపారు. చిట్యాల మున్సిపాలిటీలో అధికార కాంగ్రెస్ పార్టీకి 3394ఓట్లు రాగా బిజెపికి 3497 ఓట్లు వచ్చి 103ఓట్లు బిజెపికి అధిక్యత పార్టీకి ఒక్క కౌన్సిలర్ లేకపోయినా రావడం రాబోయే రోజుల్లో మార్పుకు శుభ సూచకమని అన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాలల పనులను పరిశీలించిన డిఈఓ


*చిట్యాల, జూన్ 5, ప్రభాతవార్త:*



పాఠశాలల పున:ప్రారంభం నాటికి అన్ని పనులు పూర్తి స్థాయిలో కావాలని అలాగే యూనిఫామ్స్ అన్ని కూడా అన్ని పాఠశాలల విద్యార్థులకు అందజేయాలని జిల్లా విద్యాధికారి బొల్లారం భిక్షపతి అధికారులను ఆదేశించారు. ఆయన బుధవారం అమ్మ ఆదర్శ పాఠశాలలను జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి కుకుట్ల నరసింహ, పంచాయతీ రాజ్ డిఈఈ ఆర్. మహేష్, ఏఈ మల్లికార్జున్, బోయ శ్రీనివాసులు, జాన్ తదితరులున్నారు.

## త్రో బాల్ పోటీలకు ఎంపికైన సాయిజశ్వంతికి సన్మానం

*చిట్యాల రూరల్, జూన్ 5, ప్రభాతవార్త:*



చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామానికి చెందిన క్రీడాకారిణి నెక్కంటి సాయిజశ్వంతి జాతీయ స్థాయి త్రోబాల్ పోటీలకు ఎంపికైంది. ఈ సందర్భంగా ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ ఛైర్మన్ మేడి హరికృష్ణ ఆమెకు శాలువా కప్పి ఘనంగా సన్మానించి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు, యువకులు క్రీడల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో భోజరాజు శకుంతల, వ్యాయామ ఉపాధ్యాయుడు గంగాపురం రాము తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు, ప్రభుత్వ నిషేదిత గడ్డిమందు సీజ్

జిల్లా టాస్క్ ఫోర్స్, తిరుమలగిరి, అర్వపల్లి పోలీసుల ఆధ్వర్యంలో తనిఖీలు

తిరుమలగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో 52కేజీల నకిలీ పత్తి విత్తనాలు, 300 లీటర్ల నిషేదిత గడ్డి మందు స్వాదీనం.

ఇద్దరు నింధితులను అరెస్ట్ చేసిన తిరుమలగిరి పోలీసులు

అర్వపల్లి పోలీస్ స్టేషన్ 22 కేజీలు పత్తి విత్తనాలు సీజ్, ఒక నింధితుడిని అరెస్ట్ చేసిన అర్వపల్లి పోలీసు

వ్యవసాయానికి, రైతులకు నష్టం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు.

నకిలీ విత్తనాలు అమ్మితే పిడి యాక్ట్ నమోదు చేస్తాం

ఎస్పీ రాహుల్ హెగ్డే, సూర్యాపేట జిల్లా







**తిరుమలగిరి, జూన్ 5, ప్రభాతవార్త :** సెక్ 120 (బి), 420, 487 ఐపిసి, సెక్ 7 ఆఫ్ ఈసి యాక్ట్ 1955, సెక్ 19 ఆఫ్ సీడ్స్ యాక్ట్ 1966, సెక్ 15 (1) ఆఫ్ ఈ.పి యాక్ట్ 1986 ప్రకారముగా కేసులు నమోదు. జిల్లాలో నకిలీ విత్తనాల నివారణకోసం, గుర్తింపు కోసం లా అండ్ ఆర్డర్ పోలీసు తో పాటుగా టాన్క ఫోర్స్ టీమ్ పని చేస్తుంది, వ్యవసాయ అధికారులతో కలిసి సమన్వయంగా పని చేస్తున్నాము, గతంలో ఈ రకమైన నేరాలకు పాల్పడ్డ నిందితులపై కూడా దృష్టి పెట్టాం, అలవాటుగా నకిలీ విత్తనాల సరఫరా చేస్తూ నేరాలకు పాల్పడితే పిడి యాక్ట్ తప్పదు అని ఎస్పీ హెచ్చరించారు. జిల్లా పోలీసు కార్యలయం నందు నిర్వహించిన ప్రెస్ మీట్ నందు కేసు వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ఐపిఎస్ కార్యక్రమంలో పాల్గొన్న సూర్యాపేట డిఎస్పి రవి, నాగారం సిఐ రఘువీర్ రెడ్డి, ఎస్ఐలు సత్యనారాయణ, యాకూబ్, సిబ్బంది రెండు కేసుల్లో ముగ్గురు నిందితుల అరెస్ట్, నలుగురు పరారి.తిరుమలగిరి పిఎస్ కేసుసూర్యాపేట జిల్లా, తిరుమలగిరి మండల పరిధిలో నకిలీ పత్తి విత్తనాలను విక్రయిస్తున్న నింధితుడిని, ప్రభుత్వ నిషేధిత గడ్డిమందును విక్రయిస్తున్న మరో నిందితుడినీ తిరుమలగిరి పోలీస్ వారు మంగళవారం రోజున అరెస్టు చేయగా మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారు. సుమారు 1,25,000 లక్షల విలువైన 52 కిలోల నకిలీ పత్తి విత్తనాలు మూడు లక్షల యాభై వేల రూపాయల విలువ గల 300 లీటర్ల నిషేదిత గడ్డి మందులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. తిరుమలగిరి గ్రామం మండలం సూర్యాపేట జిల్లాకు చెందిన సంకేపలిలన సోమిరెడ్డి (53) మరియు ఈదుల పర్రెతండ, తిరుమలగిరి మండలం, సూర్యాపేట జిల్లాకు చెందిన గుగులోత్ ప్రేమ్ కుమార్ (29) గల నిందితులు ఆంధ్రప్రదేశ్, కర్నాటక, మహారాష్ట్ర రాష్ట్రాలకు భారీ స్థాయిలో నకిలీ పత్తి విత్తనాలు విక్రయిస్తు ప్రస్తుతం పరారీలో ఉన్న నాగ మల్లేశ్వర్ రావు గుంటూరు జిల్లాకు చెందిన వ్యక్తి నుండి తిరుమలగిరికి చెందిన  అనంత రెడ్డి అనే వ్యక్తి నకిలీ పత్తి విత్తనాలను తక్కువ ధరకు కోనుగోలు చేసి, నింధితులు సోమిరెడ్డి, ప్రేమ్‌లకు అమ్మగా వారు అట్టి నకిలీ విత్తనాలను అధిక ధరలకు రైతులకు అమ్మడం కోసం ఈ పత్తి విత్తనాలు గ్లయ్ఫోసెట్ గడ్డి మందుకు తట్టకోనే శక్తి కలిగి వుండటంతో పాటు పత్తి దిగుబడి అధికమని, ఎక్కువమార్లు కలుపు తీయాల్సిన అవసరం లేదని, స్థానిక డీలర్ల వద్ద ఈ విత్తనాలు ఎకునకవ ధరకు విక్రయించేందుకు పాల్పడగా, పోలీసులకు అందిన పక్కా సమాచారంతో తిరుమలగిరి పోలీస్ వారు నిందితుల ఇండ్లలో దాడి నిర్వహించగా విక్రయాలకు సిద్ధంగా వున్న నకిలీ పత్తి విత్తనాలతో పాటు, ప్రభుత్వ నిషేధిత 300 లీటర్ల గడ్డి మందును స్వాధీనం చేసుకుని ఇద్దరి నింధితులను అదుపులోకి తీసుకున్నారు. అర్వపల్లి పిఎస్ కేసుఅర్వపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో కోడూరు గ్రామంలో నకిలీ పత్తి విత్తనాలను కలిగి ఉండి విక్రయిస్తున్న నిందితుడిని అర్వపల్లి పోలీస్ వారు మంగళవారం అదుపులోకి సుమారు 66,000 రూపాయల విలువైన 22 కిలోల నకిలీ పత్తి విత్తనాలు సీజ్ చేసి నిందితుని అరెస్ట్ చేసి కేసు నమోదు చేయడం జరిగినది, ఈ కేసులో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారు. కోడూర్ గ్రామ పరిధి, అర్వపల్లి మండలం, సూర్యాపేట జిల్లాకు చెందిన నిందితుడు పేర్ల వెంకన్న, తన అన్న అయిన పేర్ల బుచ్చయ్య (ప్రస్తుతం పరారీలో వున్నాడు)తో కలిసి అదే గ్రామానికి చెందిన కంకరబోయిన ప్రసాద్ అను వ్యక్తి ( ప్రస్తుతం పరారీలో వున్నాడు) వదనద సుమారు 15 రోజుల క్రితం నకిలీ పత్తి విత్తనాలు కొంత మొత్తంలో కొనుగోలు చేసి, స్థానిక అధీకృత డీలర్ల వద్ద ఈ విత్తనాలు లభ్యం కావని తప్పుడు ప్రచారం చేసి రైతులను నమ్మించి నకిలీ పత్తి విత్తనాలను ఎక్కువ ధరకు విక్రయించేందుకు నిందితుడు పేర్ల వెంకన్న తన ఇంటి వద్ద నకిలీ పత్తి విత్తనాలను విక్రయించేందుకు సిద్ధంగా ఉండగా, పోలీసులకు అందిన పక్కా సమచారంతో అర్వపల్లి పోలీస్ వారు దాడి నిర్వహించగా విక్రయాలకు సిద్ధంగా వున్న నకిలీ పత్తి విత్తనాలను స్వాధీనం చేసుకొని నిందితుడు పేర్ల వెంకన్నను అదుపులోకి తీసుకున్నారు. నకిలీ విత్తనాలను విక్రయిస్తే సహించేది లేదని, ఎవరైన నకిలీ విత్తనాలను, విక్రయించిన, సరఫరా చేసిన వారిపై పీడీ యాక్ట్ అమలు చేయడం జరుగుతుందని, ఎవరైన నకిలీ విత్తనాలు విక్రయిస్తున్నట్లుగా సమాచారం అందింటే తక్షణమే 8712686026 వాట్సప్ నంబర్‌కు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా వుంచబడుతాయని సూర్యాపేట జిల్ల ఎస్పి రాహుల్ హెగ్డే ఐపిఎస్ తెలిపారు. నకిలీ విత్తనాలు సీజ్ చేసిన కేసులో బాగా పని చేసిన పోలీసు అధికారులను సిబ్బందిని ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట డిఎస్పీ రవి నాగారం సిఐ రఘువీర్ రెడ్డి తిరుమలగిరి ఎస్సై సత్యనారాయణ అర్వపల్లి ఎస్సై యాకూబ్ మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉప ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియపై కలెక్టర్ సమావేశం

జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన



**నల్లగొండ, ప్రభాతవార్త, ప్రతినిధి :** శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికల ఓట్ల లెక్కింపు జరుగుతున్న అనిశెట్టి దుప్పలపల్లి గోదాము వద్ద ఆమె మీడియాతో మాట్లాడుతూ, కౌంటింగ్ ప్రక్రియ ఉదయం 8 గంటల నుండి ప్రారంభమైందని, ప్రస్తుతం బ్యాలెట్ పేపర్స్ బండిల్స్ కట్టె ప్రక్రియ మధ్యాహ్నాం ఒంటిగంటకు పూర్తవుగానే మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు మొదలవుతుందన్నారు. కౌంటింగ్ ప్రక్రియలో భాగంగా ఒక్కో హాల్లో 24 టేబుల్‌లో చొప్పున నాలుగు హాల్లో ఈ సారి 96 టేబుల్స్ ఏర్పాటు చేశామని, ఒక్కొటేబుల్‌కు 500 చొప్పున ఒక రౌండ్‌లో 48 వేల ఓట్ల లెక్కింపు జరుగుతుందని తెలిపారు. మొదటి  ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు సందర్భంలోనే చెల్లిన ఓట్లను, చెల్లని ఓట్లను వేరు చేసి లెక్కిస్తారని చెప్పారు. మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు 7 రౌండ్లలో పూర్తయ్యే అవకాశం ఉందని, మొదటి ప్రాధాన్యత ఓట్లలో ఫలితం తేలనట్టయితే రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు సైతం ఇదే పద్దతిలో కొనసాగుతుందని తెలిపారు. ఎస్పీ చందనా దీప్తి మాట్లాడుతూ ఎంఎస్‌సి ఎన్నికల ఓట్ల కౌంటింగ్ కేంద్రం వద్ద మూడంచల పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని, అన్ని ర్యాంకులకు చెందిన 800 మంది పోలీసులు కౌంటింగ్ కేంద్రం వద్ద బందోబస్తులో పనిచేస్తున్నారని తెలిపారు. ఒక్కో కౌంటింగ్ హాల్ వద్ద డీఎస్పీ ర్యాంక్ అధికారి ఆధ్వర్యంలో పర్యవేక్షణ జరుగుతుందని, కౌంటింగ్ పూర్తయ్యే వరకు ఇదే భద్రత కొనసాగుతుందని తెలిపారు.






# బీజేపీకి షిఫ్ట్ అయిన బీఆర్ఎస్ ఓట్లు



ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా కృషి

ప్రభుత్వ శాఖలపై సమీక్షలు

స్థానిక సంస్థల ఎన్నికలకు సమాయత్తం కండి

మాజీ మంత్రి దామోదర్ రెడ్డి

**ప్రభాతవార్త, సూర్యాపేట:** లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓట్లు బీజేపీకి షిఫ్ట్ కావడం వల్లే రాష్ట్రంలో కాంగ్రెస్ సీట్లు తగ్గాయని, లేని పక్షంలో మెజార్టీ స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలిచేవారని మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. బుధవారం సూర్యాపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంఒ ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ సీట్లను తగ్గించేందుకు బీఆర్ఎస్ కుట్ర పన్నిందనేది ఫలితాలను చూస్తే అర్ధమవుతుందన్నారు. ఇక రాష్ట్రంలో బీఆర్ఎస్ మనుగడ సాగించటం కష్టమన్నారు. సూర్యాపేటలో ప్రజా దర్బార్ కొనసాగుతుందని, పారదర్శకంగా నిర్వహిస్తామన్నారు. సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న నేపత్యంలో పార్టీ శ్రేణులంతా సిద్ధం కావాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పవనాలు వేస్తున్న నేపథ్యంలో స్థానిక సమరంలో కాంగ్రెస్ అధిపత్యాన్ని కొనసాగించాలన్నారు. ప్రజా దర్బార్‌లో వసూళ్లు చేస్తున్నారని ఆరోపించే వారికి హెచ్చరిస్తున్నట్లు గత ప్రభుత్వంలో సూర్యాపేటలో చోటు చేసుకున్న అవినీతిని వెలికి తీస్తామని దామోదర్ రెడ్డి స్పష్టం చేశారు. శాఖల వారీగా సమీక్షలు నిర్వహించే కార్యక్రమానికి శ్రీకారం చుడతామన్నారు. మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావులను ఆమ్వానించి శాఖలపై సమీక్షలు చేపడుతామన్నారు. ఎక్కడ అవినీతి జరిగిందో బయటికి తీస్తామన్నారు. గత ప్రభుత్వము బీఆర్ఎస్ కండువలు కప్పుకున్న వారికే పథకాలు అందజేశారు అన్నారు. గెలుపొందిన కాంగ్రెస్ అభ్యర్థులు రఘువీర్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డిలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సంఖ్య పెరిగేలా చొరవ చూపాలి

**జిల్లా కలెక్టర్ హనుమంతు కె.జెండగే**



**భువనగిరి ప్రభాతవార్త:** బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే అధికారులను ఆదేశించారు. నేటి నుంచి 19వ తేదీ వరకు జరిగే బడిబాట కార్యక్రమంలో మండల స్థాయి, గ్రామ స్థాయి కమిటీలు, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలని, రైట్ టూ ఎడ్యుకేషన్ విద్యా హక్కులో భాగంగా 6 సంవత్సరాల నుండి 14 సంవత్సరాల పిల్లలు తప్పనిసరిగా బడికి వెళ్లాలని అన్నారు. అందుకోసం గ్రామాలలో హ్యాబిటేషన్లలో పిల్లలను గుర్తించాలని, దగ్గరలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలన్నారు. ప్రభుత్వ బడులలో కల్పిస్తున్న వసతులను, పథకాలను, నాణ్యమైన విద్యపై తల్లిదండ్రులకు, కమ్యూనిటీ పెద్దలకు వివరించాలని, అంగన్వాడీలలో బడికి వెళ్లే పిల్లలను గుర్తించి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలన్నారు. బడిపిల్లల తక్కువ నమోదు ఉన్న పాఠశాలలను గుర్తించి తల్లిదండ్రులు, కమ్యూనిటీ పెద్దల సహకారంతో ప్రభుత్వ బడులలో చేర్పించాలని, మధ్యలో బడి మానేసిన పిల్లలను గమనించి అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ సభ్యులతో కలిసి అర్హత కలిగిన తరగతులలో వారిని తిరిగి చేర్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉచితంగా అందచేసే డ్రెస్సులు, పాఠ్య పుస్తకాలు, మధ్యాహ్న భోజనం, ఉపకార వేతనాలు, డిజిటలైజేషన్ తరగతులపై తల్లిదండ్రులకు అవగాహన కలిగించేలా క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈనెల 6వ తేదీ నుండి 19వ తేదీ వరకు జరిగే బడిబాట కార్యక్రమం కోసం, మండల, గ్రామ స్థాయి కమిటీలు క్షేత్రస్థాయిలో కార్యాచరణతో విజయవంతం అయ్యేల్లా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆశా, అంగన్వాడీ, స్వయం సహాయక మహిళా సమాఖ్యల సమన్వయంతో ఇంటింటి ప్రచారంతో 6 నుండి 11వ తేదీ వరకు ఉదయం 7 గంటల నుండి 11 గంటల వరకు ప్రతి రోజూ విద్యార్థుల సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవాలని, 6వ తేదీన గ్రామ స్థాయి డ్రైవ్ చేపట్టి స్వయం సహాయక సంఘాలు, అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ఓల్డ్ స్టూడెంట్స్తో ప్రమాణాలు, ర్యాలీలు నిర్వహించాలని, 7వ తేదీన ప్రతి ఇంటికి వెళ్లి పాఠశాలకు వెళ్లే విద్యార్థులను గుర్తించి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేలా చర్యలు తీసుకోవాలని, స్కూళ్లకు వెళ్లే విద్యార్థుల వివరాలను ఏలేజీ ఎడ్యుకేషన్ రిజిష్టర్లో నమోదు చేయాలని, 8వ తేదీ నుండి 10వ తేదీ వరకు అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల్లో అందించే వసతుల పట్ల అవగాహన కలిగించి నమోదు చేయించాలని, 11న గ్రామ సభల ఏర్పాటు చేయాలని అన్నారు. ఈనెల 12 నుండి 19 వరకు బడి బాట కార్యక్రమాలను నిర్వహించాలని తెలిపారు. 12న విద్యార్థులకు స్వాగత దినోత్సవం ఏర్పాటు చేసి పాఠశాలలను అందంగా పండుగ వాతావరణంలో అలంకరించాలని, రంగోలీ తదితర ఉత్సాహ కార్యక్రమాలు రూపొందించాలని, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పాఠశాలల్లో చేపట్టిన వసతులను వివరించాలని, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, కమ్యూనిటీ వారితో పేరెంట్ టీచర్ మీటింగ్లు ఏర్పాటు చేయాలని, చేపట్టిన పనులను ప్రారంభించాలని, టెక్స్ట్ బుక్స్, డ్రెస్సులను విద్యార్థులకు అందజేయాలని తెలిపారు. గత విద్యా సంవత్సరంలో మంచి ప్రతిభ కనబరచిన, మంచి హాజరు కలిగిన విద్యార్థులను మెచ్చుకోవడంతో పాటు అందుకు ప్రోత్సహించిన వారి తల్లిదండ్రులను సన్మానించాలని తెలిపారు. 13న తరగతి వారిగా విద్యార్థులు తయారు చేసిన విద్యా ప్రమాణాలకు సంబంధించి పోస్టర్లను, ఛార్ట్స్ ప్రదర్శించి తరగతి గదులను డెకరేట్ చేయాలని తెలిపారు. 14న సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం ఏర్పాటు చేసి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల సభ్యులు, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, కమ్యూనిటీ పెద్దలను భాగస్వామ్యం చేయాలని, పండుగ వాతావరణంలో నిర్వహించాలని తెలిపారు. ఉన్నత పాఠశాలలకు సంబంధించి విద్య యొక్క ప్రాముఖ్యత, ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న సౌకర్యాలపై సాంస్కృతిక కార్యక్రమాలను విద్యార్థులతో ప్రదర్శించాలని, 15వ తేదీన సహిత విద్య, బాలికల విద్యా దినోత్సవం జరుపుకోవాలని, బడి బాట కార్యక్రమంలో గుర్తించిన ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలను భవిత కేంద్రాలలో, పాఠశాలల్లో చేర్పించాలని, ఈ కేటగిరిలో వారిని వంద శాతం నమోదు చేయాలని తెలిపారు. గ్రామాలలో, ఆవాసాలలో ఎటువంటి బాల కార్మికులు లేకుండా చూడాలని, గుర్తించిన వారందరిని పాఠశాలల్లో చేర్పించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. 18వ తేదీన డిజిటల్ తరగతులపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, తరగతి వారిగా విద్యార్థులతో మొక్కలు నాటే కార్యక్రమాలు చేపట్టాలని, మొక్కలు పెంచే బాధ్యతను వారికే అప్పగించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియం ప్రవేశపెట్టిన విషయాన్ని ఇంటింటా చదువుల పంట అనే యాప్ గురించి తల్లిదండ్రులకు తెలియచెప్పాలని అన్నారు. తెలుగు, ఇంగ్లీషు భాషలలో పాఠ్య పుస్తకాలను ముద్రించి పంపిణీ చేయడం జరుగుతున్నదని, ఉపాధ్యాయులకు ఇంగ్లీషు బోధనలో ప్రత్యేక శిక్షణ అందిస్తున్నట్లు తల్లిదండ్రులకు తెలియచెప్పాలని, 19న క్రీడా దినోత్సవం ఏర్పాటు చేసి విద్యార్థులకు కబడ్డీ, ఖోఖో, వాలిబాల్, ఫుట్బాల్ తదితర ఆటల పోటీలు నిర్వహించాలని, బడిబాట కార్యక్రమాల లక్ష్యం ప్రభుత్వ బడులలో విద్యార్థుల సంఖ్య పెంచడమేనని, వారికి నాణ్యమైన విద్య అందించడమేనని, అందుకోసం సంబంధిత శాఖలు కృషి చేయాలని, గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీల సిబ్బంది ద్వారా పాఠశాలల్లో పారిశుద్య చర్యలు చేపట్టి పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలని, బడుల ప్రారంభానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# విద్యుత్ సరఫరాపై మండల సభలో చర్చ




మండలసభలో సమస్యలపై నిలతీత

**కట్టంగూర్, జూన్ 5,ప్రభాతవార్త :** విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని ఎంపిపి జెల్లా ముత్తి లింగయ్య అన్నారు. కట్టంగూర్ మండల కేంద్రంలోనిఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి జెల్లా ముత్తి లింగయ్య అధ్యక్షతన బుధవారం మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మండలంలో ఇటీవల ఈదురుగాలుల భీభత్సానికి పలు గ్రామాలలో నేటికి విద్యుత్ సరఫరాలో తీవ్ర అంతరాయం కల్గుతుందని చెప్పినా విద్యుత్ సిబ్బంది పట్టించుకోవడం లేదనిపలువురు సభ్యులు సభలో వాపోయారు. విద్యుత్ ఉద్యోగులకు కరెంట్ సమస్యలపై ఫోన్ చేసినా ఫోన్ ఎత్తడంలేదని, ఎత్తినా నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని, కొన్ని సార్లు ఫోన్లు స్విచ్ఆఫ్ చేస్తున్నారని సభలో మండల సభ్యులు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో కూడా రాత్రివేళల్లోకూడా కరెంటు కోత తీవ్రంగా ఉంటుందని ఎంపిపి జెల్లా ముత్తి లింగయ్య విద్యుత్ ఏఈ ఆర్ఎన్ఎజె కుమార్ దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన విద్యుత్ ఏఈ మరోసారి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదేవిధంగా మునుకుంట్ల గ్రామంలోని మహారాజుల కాలనీ రోడ్డు వెంబడిఎనిమిది నెలల క్రితం విద్యుత్ శాఖ సిబ్బంది విద్యుత్ స్తంభాలు మాత్రమే పాతి, కరెంట్ లైన్ బిగించకుండా కాలయాపన చేస్తున్నారని మునుకుంట్ల ఎంపిటిసి, మండల పరిషత్ వైస్ ఎంపిపి గడుసు కోటిరెడ్డి మండల సభలో విద్యుత్ ఏఈని నిలదీశారు. విద్యుత్ స్తంభాలకు సంబంధించిన మెటీరియల్ను సదరు కాంట్రాక్టర్డ్రా చేసుకున్నాడని వైస్ ఎంపిపి సభలో ఆరోపించారు. పిట్టంపల్లి గ్రామంలో ఈ దురుగాలులతో కూడిన చిన్నపాటి వర్షం వచ్చినప్పుడల్లా విద్యుత్ సరఫరా కు తీవ్ర అంతరాయం కల్గుతుందని, గ్రామ శివారులో గతంలో బ్రాహ్మణవెల్లెంల ఎత్తిపోతల ప్రాజెక్టు కాలువ పనుల నిమిత్తం 24 గంటల కరెంట్ సరఫరా కోసంనిర్మించిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కు తక్షణమే ఏ, బి స్విచ్లు ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలని మండల పరిషత్ కో ఆప్షన్సభ్యులు ఎస్ కె జానిపాషా మండల సభ లో డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ హయాంలో పిట్టంపల్లి నుండి ముత్యాలమ్మగూడెం కు వెళ్లే రోడ్డు వెంబడిమరోసారి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదేవిధంగా మునుకుంట్ల గ్రామంలోని మహారాజుల కాలనీ రోడ్డు వెంబడి ఎనిమిది నెలల క్రితం విద్యుత్ శాఖ సిబ్బంది విద్యుత్ స్తంభాలు మాత్రమే పాతి, కరెంట్ లైన్ బిగించకుండా కాలయాపన చేస్తున్నారని మునుకుంట్ల ఎంపిటిసి, మండల పరిషత్ వైస్ ఎంపిపి గడుసు కోటిరెడ్డి మండల సభలో విద్యుత్ ఏఈని నిలదీశారు. విద్యుత్ స్తంభాలకు సంబంధించిన మెటీరియల్ను సదరు కాంట్రాక్టర్ డ్రా చేసుకున్నాడని వైస్ ఎంపిపి సభలో ఆరోపించారు. పిట్టంపల్లి గ్రామంలో ఈదురుగాలులతో కూడిన చిన్నపాటి వర్షం వచ్చినప్పుడల్లా విద్యుత్ సరఫరా కు తీవ్ర అంతరాయం కల్గుతుందని, గ్రామ శివారులో గతంలో బ్రాహ్మణవెల్లెంల ఎత్తిపోతల ప్రాజెక్టు కాలువ పనుల నిమిత్తం 24 గంటల కరెంట్ సరఫరా కోసం నిర్మించిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కు తక్షణమే ఏ, బి స్విచ్లు ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలని మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు ఎస్ కె జానిపాషా మండల సభ లో డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ హయాంలో పిట్టంపల్లి నుండి ముత్యాలమ్మగూడెం కు వెళ్లే రోడ్డు వెంబడి హరితహారం పథకం కింద నాటిన మొక్కలను కొంతమంది రైతులు తగులబెడుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి వారిపై తగు చర్య తీసుకోవాలని సభ దృష్టికి తీసుకొచ్చారు. పలు శాఖల అధికారులు మూడు నెలలకు ఒకసారి జరిగే మండల సభకు గైర్హాజరైనా పట్టించుకునేవారు లేరని, ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని పలువురు మండల సభ్యులు డిమాండ్ చేశారు. తొలుత పలు శాఖల అధికారులు తమ శాఖల వారీగా నివేదికలను చదివి మండల సభలో సభ్యులకు చదివి వినిపించారు. ఈ సమావేశంలో జడ్పీటిసి తరాల బలరాములు, ఇంఛార్జి ఎంపిడిఓ చింతమల్ల చలపతి, నాయబ్ తహాశీల్దార్ జె. సుకన్య, ఎంపిఓ సన్నీ అబ్రహం, ఎంఈఓ నాగయ్య, పిఆర్ ఏఈ జమీల్ అహ్మద్, ఆర్డబ్ల్యుస్ ఏఈ నవీన్ కుమార్, ఏపిఎం కస్పరాజు సైదులు, ఏపీఓ రామ్మోహన్, పశువైద్యాధికారి భీక్యా, వైస్ ఎంపిపి గడుసు కోటిరెడ్డి, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు ఎస్ కె జానీపాషా, ఎంపిటిసిలు పాలడుగు హరికృష్ణ, నల్లమాద వీరమ్మ, తవిడబోయిన భవాని, ఎద్ల పురుషోత్తంరెడ్డి, దుప్పెల్లి జ్యోతి, పాల్గొన్నారు.



# మిత్రునికి ఆపన్న హస్తాన్ని అందించిన తోటి విద్యార్థులు

**నార్కట్పల్లి, జూన్ 5 ప్రభాతవార్త**



తమతో పాటు 10వ తరగతి వరకు చదువుకున్న తోటి మిత్రుడు ఆపదలో ఉందని గ్రహించిన ఆ బ్యాచ్ విద్యార్థులు అండగా నిలిచి ఆపన్న హస్తాన్ని అందించారు.నార్కట్పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుకున్న 2000 సంవత్సరం బ్యాచ్కు చెందిన ఎండి.సయ్యద్ బోరుబండి డ్రైవర్గా తన జీవితాన్ని సాగిసున్నాడు.కాగా మే 28న ట్రాక్టర్ నడుపుతుండగా అదుపు తప్పి క్రింద పడడంతో తలకు బలమైన గాయాలయి మెదడులో రక్తం గడ్డ కట్టింది.దీంతో ఆయనకు ఒక కాలు, ఒక చేయి పూర్తిగా పని చేయకపోవడమే కాకుండా మాట కూడా సరిగా మాట్లాడలేకపోవడంతో ఆ కుటుంబం ఒక్కసారిగా వీధిన పడినట్టయ్యింది.ప్రస్తుతం నల్లగొండ ఐకాన్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న అతనికి శస్త్రచికిత్స చేయడానికి దాదాపు 3 లక్షల రూపాయలు ఖర్చు అవుతాయని వైద్యులు చెప్పారు.విషయం తెలుసుకున్న తోటి విద్యార్థులు రూ.32,000/- ల ఆర్థిక సహాయాన్ని తక్షణ సాయంగా అందించారు.తమకు తెలిసిన వారి నుండి కూడా మరింత సహాయం పొందడానికి కృషి చేస్తామని అన్నారు.కార్యక్రమంలో యుగంధర్ రెడ్డి, విజయ్ కుమార్, లింగయ్య, సుధాకర్, రమేష్, జానయ్య, లింగయ్య, శ్యామ్, రమేష్, దుర్గ, స్వప్న, భరత్ భూషణ్ రెడ్డి, వెంకటేశ్వర్లు, రామకృష్ణ, నాగలక్ష్మి, మమత తదితరులు పాల్గొన్నారు.

# దేశ భవిష్యత్ కాపాడేందుకు లౌకికవాదానికి మద్దతు ఇవ్వాలి

## -మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి

మిర్యాలగూడ, జూన్ 5 (ప్రభాతవార్త)

దేశ వ్యాప్తంగా మోడీ గ్రాఫ్ పడిపోయిందని, నైతికంగా ఇండియా కూటమి విజయం సాధించిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. బుధవారం స్థానికంగా పార్టీ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ దేశంలో గతంలో బిజెపి మోడి ప్రభుత్వానికి 303 సీట్లు ఉన్నాయని, ప్రస్తుతం 240 సీట్లకు పరిమితమైందన్నారు. 63 సీట్లు బిజెపి కోల్పోవాల్సి వచ్చిందని, రాముని పేరుతోఅయోధ్యలో ఎన్నికలకు వెళ్లితే అదే నియోజకవర్గంలో బిజెపి ఓడిపోవాల్సిన వచ్చిందన్నారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో 29 స్థానాలు గతంలో కంటే బిజెపికితగ్గిపోయాయని గుర్తు చేశారు. దేశ వ్యాప్తంగా ఇండియాకూమికి ప్రజలు ఆదరించారని, గతంలో కంటే ప్రస్తుతం మెరుగైన ఫలితాలు వచ్చాయన్నారు.సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వం మోడీ కేంద్ర దర్యాప్తు సంస్థలను ఉపయోగించుకొని విపక్షాలకు తీవ్ర ఇబ్బందులు గురి చేసిందన్నారు.కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటుకు చంద్రబాబు, నితీష్‌కుమార్‌లు కీలకంగా మారారని, వీరు కూడా గతంలో మోడీ బాధితులేనని, అని వార్యంగా, గత్యంతరం లేక మోడికి మద్దతు తెలుపుతున్నారని చెప్పారు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగం, దేశ భవిష్యత్ కాపాడేందుకు లౌకికవాదాన్ని దృష్టిలో ఉంచుకొని ఆ ఇరువురు ఇండియా కూటమికి మద్దతు ఇస్తే బాగుంటుందన్నారు. దక్షిణ భారతదేశంలో నల్లగొండ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి కుందూరురఘువీర్‌రెడ్డికి అత్యధిక మెజార్టీ లభించి అగ్రస్థానంలో నిలిచారన్నారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు డబ్బీకార్ మల్లేష్, వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు రవినాయక్, డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, పాండు, వినోద్‌నాయక్, రాగిరెడ్డి మంగారెడ్డి, నాయకులు వాడపల్లి రమేష్, ముత్యాలలక్ష్మినారాయణ, కోటిరెడ్డి, డబ్బీకార్ రఘు తదితరులు పాల్గొన్నారు.



# మిర్యాలగూడ వార్త

# అమ్మ ఆదర్శ పాఠశాలలో అభివృద్ధి పనులు వెంటనే పూర్తి చేయాలి

మేళ్లచెరువు జూన్ 5 (ప్రభాతవార్త)

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో ఎంపిపి కొట్టె పద్మ సైదేశ్వరరావు మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో అమ్మ ఆదర్శ పాఠశాలల్లో అభివృద్ధి పనులను నాణ్యవంతంగా వెంటనే పూర్తి చేయాలని కోరారు. పాఠశాలల కమిటీలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రధానోపాధ్యాయులు పనులు నాణ్యతగా చేయాలని, ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు. విద్యార్థులకు అసౌకర్యాలు లేకుండా అన్ని రకాల అభివృద్ధి పనులను, మరమ్మతులను శ్రద్ధగా చేయాలని కోరారు. ఈ సమావేశంలో మండల విద్యాధికారి భూక్యా సైదానాయక్, అన్ని గ్రామాల ఎంపిటిసిలు, పాఠశాలల కమిటీల సభ్యులు, విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# క్రీడాకారులు ఉచిత శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

## -బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు డాక్టర్ ప్రశాంత్

మిర్యాలగూడ, జూన్ 5 (ప్రభాతవార్త)



క్రీడాకారులు ఉచిత శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకొని ఉన్నతస్థాయికి ఎదగాలని నల్లగొండ జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు డాక్టర్ ప్రశాంత్ అన్నారు. డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ యూత్ మిర్యాలగూడ బ్యాడ్మింటన్ అసోసియేషన్ఆధ్వర్యంలో పట్టణంలోని ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన బ్యాడ్మింటన్ సమ్మర్ క్యాంప్ బుధవారంతో ముగిసింది. మే1 నుండి జూన్ 5 వరకు జరిగిన షటిల్ శిక్షణలో 100మంది జూనియర్ క్రీడాకారులు పాల్గొనగా వారికి దాత గుడుగుంట్ల రవికిరణ్ మెమోంటోలు, సర్టిఫికెట్లను గౌరవ అధ్యక్షులు అంజయ్య, డాక్టర్ ప్రశాంత్‌ల చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కోచ్ రామకృష్ణతదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ, జూన్ 5 (ప్రభాతవార్త)



పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అన్నారు.బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ పరిసరాల్లోఆయన మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలను నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, పర్యావరణపరిరక్షణకు మొక్కలు నాటడమే సులువైన మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర సెక్రటరీ మిట్టపల్లి వెంకటేష్, వెంకట్, గుండు నరేందర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# భారీ సంఖ్యలో మొక్కలను నాటాలి

## పర్యావరణంను పరిరక్షించాలి

మేళ్లచెరువు జూన్ 5 (ప్రభాతవార్త)



స్థానిక మై హోం ఇండ స్ట్రీయస్ మహా సిమెంట్ ఆవరణలో మైన్స్ ఏరియాలో కాలనీలో బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పెద్ద సంఖ్యలోమొక్కలను నాటారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ప్లాంట్ హెడ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ భారీ సంఖ్యలో మొక్కలు నాటాలని, పర్యావరణాన్ని పరిరక్షించాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరు సంవత్సరంలో 10 మొక్కలు నాటాలని, శ్రద్ధగా పెంచాలని కోరారు. భారీ సంఖ్యలో చెట్లను పెంచకోవడం వల్ల సకాలంలో వర్షాలు కురుస్తాయని, పంటలు అధిక దిగుబడిని పొందవచ్చాన్నారు. కోట్లాది మంది ప్రజలకు, పశువులకు, పక్షులకు ఆరోగ్యాన్ని, నీడను ఇచ్చే చెట్లను పెంచడం లో ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ప్రతి సంవత్సరం భారీ సంఖ్యలో మొక్కలు నాటుతున్నామని, శ్రద్ధగా పెంచుతున్నామన్నారు. ఈ సందర్భంగా జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమాలు శ్రద్ధగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాసరావు, పర్సనల్ జనరల్ మేనేజర్ డాక్టర్ నాగేశ్వరరావు, శ్రీవాత్సవ మైన్స్ జనరల్ మేనేజర్ శ్రీనివాసరావు, హనుమాన్ ప్రసాద్‌తోపాటు అన్ని విభాగాల అధికారులు, పెద్ద సంఖ్యలో ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సీజ్ చేసిన పాఠ్యపుస్తకాలు పేదలకు పంచాలి

మిర్యాలగూడ, జూన్ 5 (ప్రభాతవార్త)



మిర్యాలగూడ పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో సీజ్ చేసిన పాఠ్యపుస్తకాలు, నోట్‌పుస్తకాలను పేద విద్యార్థులకు పంచాలని సామాజిక కార్యకర్తలుసరికొండ రుషికేశ్వర్‌రాజు, చిలుముల కొండలు, దేవులపల్లి కార్తీక్‌రాజు, మహేష్‌లు అన్నారు. పాఠశాలలో సీజ్ చేసిన గదిని బుధవారం వారుపరిశీలించి మాట్లాడారు. నిబంధనలు అతిక్రమించి చైతన్య పాఠశాల నిర్వాహకులు పుస్తకాలు విక్రయిస్తున్నారని, ఉన్నతాధికారులు వాటిని సీజ్‌చేసినప్పటికీ యాజమాన్యం వైఖరిలో మార్పు లేదన్నారు. తక్షణమే సీజ్‌చేసిన పుస్తకాలను జిల్లా ఉన్నతాధికారులు చొరవ చూపి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేయాలని కోరారు.

# నీట్ ర్యాంకర్లను అభినందించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ, జూన్ 5 (ప్రభాతవార్త)



మిర్యాలగూడ పట్టణంలోని కెవిఎన్ కళాశాల విద్యార్థులు నీట్ ఫలితాల్లో జిల్లాలోనే అత్యధిక మార్కులతో ర్యాంక్‌లుసాధించారు. అధిక మార్కులు సాధించిన విద్యార్థులు బి.మేఘన(632), బి.అద్విత్ కృష్ణ(631), ఎన్.సమీర్(491), బి.అఖిల(428), పి.సంజన(397)లనుబుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్స్‌గా, ఇంజనీర్లుగా రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ కిరణ్‌కుమార్, నిర్వాహకులు నరేందర్‌రెడ్డి, పివిఎన్‌రెడ్డి,తుమ్మలపల్లి హన్మంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నీట్ ఫలితాల్లో జాతీయస్థాయిలో 18వ ర్యాంక్

మిర్యాలగూడ, జూన్ 5 (ప్రభాతవార్త)



మెడిసిన్ ప్రవేశాల కోసం జాతీయస్థాయి నీట్ పరీక్షలో మిర్యాలగూడ పట్టణానికి చెందిన భూక్యా సిరివెన్నెలసాయి జాతీయస్థాయిలో 18వ ర్యాంక్ (గిరిజన),జనరల్ విభాగంలో 4125వ ర్యాంక్ సాధించింది. పట్టణంలోని హౌజింగ్‌బోర్డుకు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు భూక్యా శ్రీనివాస్ రావు-బుజ్జి దంపతుల కుమార్తె సిరి వెన్నెలసాయి నీట్‌లో అత్యుత్తమ ప్రతిభ చూపడం పట్ల బంజారా ఉద్యోగ సంఘం నాయకులు దశరథ తదితరులు హర్షంవ్యక్తం చేశారు. 1 నుండి 7 వరకు మిర్యాలగూడలో చదివిన సిరి వెన్నెలసాయి 8 నుండి 10 వరకు కేకెఆర్ గౌతమ్‌లో ఇంటర్ విజయవాడ నారాయణ కళాశాలలో చదివింది.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

## డిపిఓ సురేష్‌కుమార్

పెన్‌పహాడ్,5జూన్,ప్రభాతవార్త:

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని జిల్లా పంచాయతీ అధికారి సురేష్ కుమార్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని అనంతారం గ్రామంలో ఆవుల చెరువు ట్యాంక్‌బండ్‌పై ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పర్యావరణ కార్యక్రమం నిర్వహించారు. ఇందులోభాగంగా గ్రామ రైతులు, కూలీలకు అవగాహన కల్పించి మాట్లాడారు. తడి పొడి చెత్తను వేరుచేయడం కోసం సిగ్రిగేషన్ షెడ్డును ఉపయోగించుకుని వర్మి కంపోస్టు తయారు చేసుకోవాలని ,ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలని అన్నారు. నీటి సంరక్షణ, భూముల విలువ, భూమిని ఎలా కాపాడుకోవాలి, మొక్కల పెంపకం, వాటిద్వారా పర్యావరణ పరిరక్షణ తదితర విషయాలను తెలిపారు. అనంతరం గతంలో నాటిన మొక్కలకు నీటిని అందించి వన నర్సరీని పరిశీలించారు. నాటిన ప్రతి మొక్కను కాపాడుకోవాలని తెలిపారు. చనిపోయిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలు



నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో జె.వెంకటేశ్వర్‌రావు, ఏపివో రవి, టిఏ ఏకస్వామి, పంచాయతీ కార్యదర్శి రాజేష్, ఫీల్డ్ అసిస్టెంట్లు బేగం, ఉపాధికూలీలు, రైతులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

## నెమ్మాది వెంకటేశ్వర్లు

పెన్‌పహాడ్,5జూన్,ప్రభాతవార్త:

ఈ నెల 15,16,17 తేదీల్లో పెన్‌పహాడ్ మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో మడ్డి అంజిబాబు అధ్యక్షతన జరిగిన మండల కమిటి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మోడి రెండు దఫాలు ప్రధానిగా పరిపాలన చేసి అనుసరించిన విధాల మూలంగా తన ప్రతిష్ట మసక బారి౦ద న్నారు. మతం, కులం పేరుతో రాజకీయాలు చేసిన మోడిని అయోధ్యలో వెన్నక్కి కొట్టడం శుభ పరిణామమన్నారు. దేశంలో తనకు ఎదురులేదని ,అధిక సీట్లతో అధికారంలోకి వస్తానని విర్రవీగిన మోడికి దేశ ప్రజలు తగిన తీర్పునిచ్చారన్నారు. కేంద్రంలో మోడి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక మతతత్వ విధానాలతో దేశంలో బిజెపి వ్యవహరిస్తున్న తీరు సరైంది కాదన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలను చైతన్యం చేయడం కోసం




రాజకీయ శిక్షణ తరగతులను నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజా పోరాటాలకు చైతన్యానికి కేంద్ర బిందువైన పెన్‌పహాడ్ మండలంలో జరిగే సిపిఎం జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులకు విచ్చేసి జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి రణపంగ కృష్ణ, మండల నాయకులు నెమ్మాది అడివయ్య, బొమ్మిడి గోపిరెడ్డి, కొండమీది రాములు, నెమ్మాది, లక్ష్మమ్మ, ఇరుగు రవ ేష్, బుచ్చిరా ములు, గోపాల్ దాసు, శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సమరంలో సత్తాచాటాలి

## ఎంపిపి పాండమ్మ

త్రిపురారం,5జూన్,ప్రభాతవార్త:

సంస్థాగత పటిష్టతతోపాటు సుశిక్షితులైన కార్యకర్తల అండ సహకారంతో శాసనసభ, పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటిన కాంగ్రెస్ కార్యకర్తలు స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటి అదే స్ఫూర్తితో పని చేయాలని ఎంపిపి అనుముల పాండమ్మ అన్నారు. బుధవారం స్థానికంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిమాళ్ల బుచ్చిరెడ్డి, ఎంపిపి గౌరవ సలహాదారు అనుముల శ్రీనివాస్‌రెడ్డిలతో కలిసి మాట్లాడుతూ సీఎల్పీ మాజి నేత కుందూరు జానారెడ్డి నాయకత్వంలో నియోజకవర్గంలోనే ఎంపిపి పదవులతోపాటు అనేమంది సర్పంచులు గెలిపించుకున్న ఘనత మండలంలోని కార్యకర్తలకు దక్కిందన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఎంపి కుందూరు రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డిల సహకారంతో అర్హులైన వారందరికీ సంక్షేమ అభివృద్ధి ఫలాలు అందించేలా కృషి చేస్తామన్నారు. పదవులు బాధ్యతలను పెంచుతాయని, ఎమ్మెల్యే, ఎంపి



ఎన్నికల్లో చాటిన స్ఫూర్తిని కొనసాగించాలని, అందుకు సహకరించిన కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. స్థానిక నాయకత్వం ,ప్రజాప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉండి సమన్వయంతో స్థానిక సమరానికి సన్నద్ధం కావాలన్నారు. వారి వెంట గ్రామశాఖ అధ్యక్షులు అనుముల వెంక ట్ ండ్డి ,తదితరులు ఉన్నారు.

# విద్యాహక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి

## డిఈవోకు వినతి

పెన్‌పహాడ్,5జూన్,ప్రభాతవార్త:

విద్యాహక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సూర్యాపేట జిల్లా అధ్యక్షులు రణపంగ శ్రవణ్ పులే కోరారు. బుధవారం డిఈవో అశోక్‌కు వినతి పత్రాన్ని అందించి మాట్లాడుతూ ప్రైవేట్ కార్పోరేట్ స్కూల్స్‌లో ఉచిత అడ్మిషన్లు అయ్యేలా చొరవ తీసుకోవాలని అన్నారు. పాఠ్యపుస్తకాలు,, స్టేషనరీ, యూనిఫాంలను స్కూల్ యాజమాన్యం సూచించే చోటే కొనాలన్న ఖచ్చితమైన నిబంధనలేవీ పెట్టరాదని, వీటి అమ్మకాలకు పాఠశాలల్లో కౌంటర్లు ఏర్పాటు చేయకుండా చూడాలని అన్నారు. పాఠశాలల బోర్డులలో ఇంట ర్నేషన ల్, ఐఐ టి, ఒలంపియాడ్, కాన్సెప్ట్, ఈ టెక్నో తదితర అంశాలను తొలగించాలని, 5 శాతానికి తగ్గకుండా లాభాలను మాత్రమే ఆశించాలనే అంశం, వసూలు చేసిన ఫీజులోంచి 50శాతం ఉపాధ్యాయకులకు వేతనంగా ఇవ్వాలనే అంశంపై సమగ్ర విచారణ చేయాలని, ప్రతి ఏడాది వార్షిక నివేదికలు, ఆడిట్ రిపోర్టు ప్రభుత్వానికి సమర్పించలేని పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలని ,అధిక ఫీజుల నియంత్రణ, అన్నిపాఠశాలల్లో ఇంగ్లీష్ మీడింతో బోధన జరిగేలా ప్రభుత్వం దృష్టికి తీసుకొనివెళ్లాలని కోరారు.






# గ్రామాలలో మొక్కలు అధికంగా పెంచాలి

పెన్‌పహాడ్,5జూన్,ప్రభాతవార్త:



రానున్న వానాకాలంలో గ్రామాలోల మొక్కలు అధికంగా పెంచి, పెంచిన మొక్కలను కాపాడాలని పంచాయతీ కార్యదర్శి గూగులోతు రమేష్‌నాయక్ అన్నారు. బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని జల్మాలకుంట తండా గ్రామంలో ఉపాధిహామి కూలీలతో కలిసి మొక్కలు నాటి మాట్లాడారు. అటవీ సంపదను పెంపొందించాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని కోరారు. అనంతరం పర్యావరణ పరిరక్షణపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ధరావాత్ నాగరాజు, నునవాత్ నాయక్, ధరవత్ దేవులా, లావూరి జ్యోతి, లావూరి రోజా, ధరావత్, సుశీల, తదితరులు పాల్గొన్నారు.

# ఏనుగుల మోహన్ 9వ వర్ధంతి సభను జయప్రదం చేయండి

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



రైతులు, కూలీలు ఎదుర్కొంటున్న అనేక రకాల సమస్యల పరిష్కారం కోసం సాగిన రైతు, కూలీ పోరాటంలో ముందు నడిచి, రైతు, కూలీలను ఆ పోరాటంలో భాగస్వామ్యం చేసిన అఖిల భారత రైతు, కూలీ సంఘం(ఏఐకేఎంఎస్) ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు కామ్రేడ్ ఏనుగుల మోహన్ 9వ వర్ధంతి సభను జూన్ 14న యాదగిరిగుట్ట మండలం కమటం గూడెంలో నిర్వహిస్తున్నామని ప్రజలు, రైతులు, కూలీలు, మోహన్ అభిమానులు, విప్లవ శ్రేయోభిలాశులు పాల్గొని విజయవంతం చేయాలని ఏఐకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బర్మ బాబు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆర్.జనార్ధన్, చిరబోయిన కొమురయ్య, వై.ఎల్లయ్య, వై.ఉదయ్, వగ్గు మల్లయ్య, ఏనుగుల నర్సమ్మ, వై.బాలమణి, పాకాల నరేష్, వై.భాస్కర్, చింతపండు శ్రీహరి, తాడేం పాండు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

తుర్కపల్లి ప్రభాతవార్త:

నేడు ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య జన్మదినం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సూదగాని కిరణ్ గౌడ్ కోరారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య జన్మదినం సందర్భంగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమానికి మండల నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు జింకల ఎల్లేష్ యాదవ్ పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్యాలయం ముందు డబుల్ బెడ్ రూమ్ కాలనీ వాసులు ధర్నా

ఆలేరు ప్రభాతవార్త:

ఆలేరు మున్సిపల్ పరిధిలో కేసీఆర్ కాలనీలోని డబుల్ బెడ్ రూమ్‌లో డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం డబుల్ బెడ్ రూమ్ కాలనీవాసులు మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య కాలనీ వాసులకు సమస్య పరిష్కారిస్తామంటూ సర్ది చెప్పడంతో ధర్నాను విరమించారు. అనంతరం స్థానిక కేసీఆర్ కాలనీలో డ్రైనేజ్ సమస్యలను పరిశీలించి జెసిబి సహాయంతో గుంత తూర్చి డ్రైనేజ్ పోయే విధంగా తాత్కాలికంగా సమస్యను పరిష్కరించారు. ఎన్నికల కోడ్ ముగియగానే కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి సమస్యను శాశ్వతంగా వెంటనే పరిష్కరిస్తారని తెలిపారు.

**-కేసీఆర్ కాలనీ వాసులు మాట్లాడుతూ..**

డ్రైనేజ్ సమస్యలతో డబుల్ బెడ్ రూమ్ కాలనీవాసులులో దుర్గంధం వెద చల్లుతూ, సీజనల్ వ్యాధులకు ఏర్పడే ప్రమాదం ఉందని, రాత్రికి రాత్రే



అక్రమ కట్టడాల వల్ల డ్రైనేజ్ సమస్య తీవ్రంగా ఏర్పడిందని, వెంటనే అధికారులు డబుల్ బెడ్రూమ్‌పై దృష్టి సారించి సమస్య పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రకృతి సంరక్షణ నినాదాలు, ఆవిష్కరణ

భువనగిరి ప్రభాతవార్త:

జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, భువనగిరి జిల్లా బార్ అసోసియేషన్ సంయుక్త నిర్వహనలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కోర్టు ఆవరణలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు జయరాజు, ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ వి.మాధవిత, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి డి.నాగేశ్వర్‌రావు, అదనపు జూనియర్ సివిల్ జడ్జి జి.కవిత, బార్ అసోసియేషన్ అధ్యక్షులు, కార్యదర్శి బి.హరినాథ్, కె.కృష్ణ, సీనియర్ న్యాయవాదులు మొక్కలు నాటారు. ప్రకృతి సంరక్షణ నినాదాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ.జయరాజు మాట్లాడుతూ.. ప్రకృతిని రక్షించటం, రేపటి తరానికి ప్రకృతి వనరులను అందజేయడం మన బాధ్యత అని, కాస్మిక్ కిరణాలు జీవ జాతి మీద తీవ్ర ప్రభావం చూపుతుందని, ఓజోన్ పొరను రక్షించుకోవాలంటే కాలుష్య రహిత సమాజం ఏర్పాటు కావాలిలని, ప్లాస్టిక్ వాడకాన్ని మానుకోవాలని, వ్యర్థ ఘన పదార్థాల నియంత్రణకై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ వారు ఇచ్చిన ఆదేశాలను తప్పక పాటించాలన్నారు. ప్రతీ జిల్లాలో కమిటీ ఉంటుందని, ఇట్టి కమిటీలో జిల్లా న్యాయ సేవ సంస్థ కార్యదర్శి సభ్యులుగా ఉంటారని, ఇట్టి గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలు, సూచనలపై అవగాహన కార్యక్రమాలు, మున్సిపాలిటీ, కాలుష్య నియంత్రణ శాఖ, జిల్లా పరిపాలన శాఖతో సమన్వయము చేస్తూ భవిష్యత్తులో న్యాయ సేవ సంస్థ ద్వారా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# యాదాద్రి భువనగిరి వార్త



## రైతు పండించిన పంటను గిట్టుబాటు ధర కల్పించాలి

ఆలేరు ప్రభాతవార్త:



రైతు పండించిన పంటను గిట్టుబాటు ధర కల్పించి అమ్ముకున్న ధాన్యాన్ని ఖాతల్లో తక్షణమే జమ చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం పట్టణ కేంద్రంలో సీపీఐ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు చౌడబోయిన కనకయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్త సమావేశంకు హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వానకాలం సీజన్‌లో రైతులకు విత్తనాలు కాంప్లెక్స్ ఎరువులు అందుబాటులో ఉంచాలని, నకిలీ విత్తనాలు అమ్మిన కంపెనీలపై, షాపులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. రైతులకు బ్యాంకులలో కొత్త రుణాలు ఇచ్చి రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరడం జరుగుతోంది. ఈ కార్యక్రమంలో తెడ్డు ఆంజనేయులు పొన్నబోయిన రవి, మాటూరు జానమ్మ, జాదపాక కిష్టయ్య, బొడ్డు ఆంజనేయులు, లక్ష్మి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# అసలైన పద్మశాలి సంఘం మాది

## పద్మశాలి సంఘం నూతన కార్యవర్గం

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:

యాదగిరిగుట్ట పట్టణ పద్మశాలి సంఘ అధ్యక్షునిగా మార్గం యాదగిరి ఎన్నుకున్నట్లు కొందరు పద్మశాలి కుల బాంధవులు పలు పత్రికలలో ప్రకటన వేయించుకున్నారని, రాష్ట్ర సంఘం నుండి గుర్తు పొందిన జిల్లా అధ్యక్షులు చిక్క వెంకటేశం యాదగిరిగుట్టకు విచ్చేసి అందరి సమక్షంలో ప్రమాణస్వీకారం చేసిన కార్యవర్గం మాదని పద్మశాలి సంఘం నూతన కార్యవర్గం పేర్కొంది. బుధవారం యాదగిరిగుట్టలో ఏర్పాటు చేసిన ప్రమాణస్వీకారోత్సవంలో వారు మాట్లాడుతూ .. ఎవరు పడితే వారు పట్టణ పద్మశాలి సంఘ అధ్యక్షులు ఎన్నుకుంటే, ప్రకటించుకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నామని, కొందరు కుల బాంధువులు అఖిల భారత పద్మశాలి అనసత్రంలో ఉన్న ఐదు కి పోస్టులను చేజిక్కించుకోవాలని దురుద్దేశంతో కొత్త సంఘాలను పెడుతూ ఉన్నారని, కావున ఉన్న వారందరిపై సంఘ పరంగా చర్యలు తీసుకుంటామని కార్యవర్గం తీర్మానం చేయడం జరిగింది. 2012 సంవత్సరంలో అప్పటి అధ్యక్షులు కార్యవర్గంలో ఏలాంటి తీర్మానం చేయకుండా సుమారు 253 గజాల సంఘ స్థలమును ఇతరులకు అమ్మడం జరిగిందని, ఇప్పుడు ఆ ప్లాట్ల విలువ సుమారు కోటీ రూపాయలపై మాటే.. కమిటీ హాల్ నిర్మాణం కొరకు సుమారు రూ.23లక్షల నిధులు సమీకరించడం జరిగిందని, నిధుల



వినియోగంలో అవినీతి జరిగిందని పేర్కొన్నారు. కావున చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి పోలీస్ స్టేషన్‌లో కేసు పెట్టాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ సమావేశంలో అధ్యక్షులు కాటబత్తిని ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి అంకం రాజేష్, కోశాధికారి కోడూరి నరసింహా, ఉపాధ్యక్షులు ఎర్రగుంట వెంకటేశ్వర్లు, బడుగు మల్లేశం, గొర్ల గణేష్, మండల శ్రీనివాస్, గొర్ల జ్యోతి, మూడ నరసింహ, కుసుమరాజు, మెరుగు మధుసూదన్, అంకం శ్రీనివాస్, భీమనపల్లి లక్ష్మీనారాయణ, మిరియాల కృష్ణ, గుండు నరేందర్, వెంట మార్కండేయులు, రుక్మోజి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు

ఆలేరు ప్రభాతవార్త:



భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి, బీజేపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి, బీజేపీ అభ్యర్థి డాక్టర్ బూర నరసయ్య గౌడ్‌పై రెండు లక్షల 20వేల ఓట్ల మెజారిటీ గెలుపొందడంతో బుధవారం టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో హర్షం వ్యక్తం చేస్తూ స్థానిక ఇందిరా కాంగ్రెస్ భవనం ముందు బాణాసంచి పేల్చుతూ స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కంద్రాజ్ వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ రెడ్డి, విజయ్, కుళ్ళ నర్సింహులు, తంగు కుమార్, చిక్క శ్రవణ్, అంగడి ఆంజనేయులు, గుత్తా శమంతక రెడ్డి, శంకర్, పిక్క శ్రీనివాస్, మురళి, పర్రె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల యూనిఫాం పంపిణీ

తుర్కపల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి మండలం మల్కాపూర్ గ్రామంలోని ఎంపీపీఎస్ పాఠశాలలో స్కూల్ యూనిఫామ్ జతలను డిఆర్డీఓ ఎంఎ కృష్ణన్ చేతుల మీదుగా పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేటి బాలలే రేపటి పౌరులు కనుక విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి వారి ఉన్నతికి తోడ్పడే విధంగా విద్యార్థులందరూ మంచిగా చదువుకోవాలని అన్నారు. విద్యార్థుల నుండి ఇంగ్లీష్ భాషపై ప్రావీణ్యతను పరీక్షించుటకు వారిని ఇంగ్లీష్ భాషలో అడిగి వారి సమాధానాలను తెలుసుకుని సంతృప్తిని వ్యక్తం చేశారు. గ్రామాల్లోని బడి ఈడు పిల్లలందరినీ కొత్తగా ఎన్రోల్మెంట్ చేయాలని స్కూల్ హెచ్ఎంకు సూచించారు. ఇన్ టైంలో విద్యార్థులకు స్కూలు యూనిఫాంల జతలను కుట్టి అందించినందుకు మహిళా సంఘాల ప్రతినిధులను, ఏపీసీ చైర్మన్‌ను అభినందించారు. మండలంలోని అన్ని స్కూల్లకి సంబంధించిన యూనిఫాం జతల వివరాలను మండల ఏటీఎం యాదగిరిని అడిగి తెలుసుకుని సంతృప్తిని వ్యక్తం చేశారు. అమ్మ ఆదర్శ పాఠశాల పనులు త్వరగా పూర్తి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి, ఏపీఎం యాదగిరి, ఏపీపీ చైర్మన్ ఉపేంద్ర, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈగ శ్రీనివాసులు, సీసీ గడిపే బాల నరసయ్య, పంచాయతీ కార్యదర్శి సాయి, వివోఏలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# తాడి చెట్టుపై నుండి పడి గీత కార్మికునికి తీవ్రగాయాలు

వలిగొండ ప్రభాతవార్త:

తాడి చెట్టుపై నుండి పడి గీతా కార్మికునికి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని రెడ్లరేపాక గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల జవ్వగాని కిష్టయ్య వృత్తిరీత్యా ఉదయం కల్లు గీయడానికి తాటి చెట్టుఎక్కగా ప్రమాదవశత్తూ తాటి చెట్టుపై నుండి కింద పడటంతో కిష్టయ్యకు తీవ్ర గాయాలై వేడుమకాలు విరిగింది. స్థానికులు వెంటనే 108 సిబ్బందికి సమాచారం అందించగా సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రుని భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు 108 సిబ్బంది తెలిపారు.

హుజూర్ నగర్ వార్త

# వాసవి, వనిత, లయన్స్ క్లబ్‌ల ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం

నేరేడుచర్ల జూన్ 5 ప్రభాతవార్త





నేరేడుచర్లలో బుధవారం వాసవి, వనిత, లయన్స్ క్లబ్‌ల ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని వేరు వేరుగా నిర్వహించారు. వాసవి, వనిత క్లబ్‌ల ఆ ధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాలలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ వైస్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి, జోన్ చైర్మన్లు కొత్త లక్ష్మణ్, వీరవల్లి శ్రీలత, లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ బట్టు మధులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కనీసం ఒక మొక్కను నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని, గాలి, నీరు కలుషితం కాకుండా చూడాలని కోరారు. మొక్కలు నాటడం ద్వారా పచ్చదనం పెరిగి వాతావరణ కాలుష్యం తగ్గడమే కాకుండా అధిక వర్షాలు కురిసి మానవాళి మనుగడకు అనుకూలంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు గెల్లి లక్ష్మీనర్సింహా రావు, ప్రధాన కార్యదర్శి జూలూరు అశోక్, కోశాధికారి తాళ్లూరి శ్రీనివాస్, వనితా క్లబ్ అధ్యక్షురాలు గెల్లి లక్ష్మి ప్రసన్న, మాజీ అధ్యక్షులు కందిబండ శ్రీనివాసరావు, ఊటుకూరు నటరాజ్, పాల్వాయి గోపాలకృష్ణ, ఉప్పల పుల్లయ్య, ఒరుగంటి శ్రీనివాస్, చందా కిషన్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు చల్లా ప్రభాకర్‌రెడ్డి, క్లబ్ ఉపాధ్యక్షులు కర్రి సూర్యనారాయణరెడ్డి, క్లబ్ సభ్యులు ఎస్‌కె.యూసుఫ్, ఎం.వెంకటరెడ్డి, అంగన్వాడి సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతిలో 10 జిపిఏ సాధించిన విద్యార్థులకు సన్మానం

నేరేడుచర్ల జూన్ 5 ప్రభాతవార్త




వాసవి వనితా క్లబ్‌లు ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో గత 10వ తరగతి పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి 10 జిపిఏ సాధించిన బాలికల గురుకుల విద్యాలయంకు చెందిన బాలికలను బుధవారం అభినందిస్తూ ఘనంగా సన్మానించారు. 10 జిపిఏ సాధించిన గురుకుల బాలికలు ఎం.నవ్యత, సిహెచ్.సాయివర్షిణి, డి.శ్రావణి, వై.ఉపేంద్ర, పి.వైష్ణవి, ఎన్.సిరిలను పూలమాలలతో, శాలువాలతో నగదులో ఘనంగా సనా ్మనించారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ వైస్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి, జోన్ చైర్మన్ కొత్త లక్ష్మణ్, ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ నేరేడుచర్ల అధ్యక్షురాలు వీరవల్లి శ్రీలత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు మాట్లాడుతూపేద విద్యార్థినిలు ఆరుగురు 10 జిపిఏ సాధించడం అభినందనీయమని బాలికల గురుకుల ప్రిన్సిపాల్ అనిత బోధన సిబ్బంది సేవలను కొనియాడారు. విద్యలో రాణించే పేద విద్యార్థులకు వాసవి క్లబ్ సేవలు నిత్యం అందజేస్తామన్నారు. చదువుల్లో రాణించే విద్యార్థినిలకు ప్రభుత్వాలు చక్కని అవకాశాలు కల్పిస్తున్నాయని విద్యార్థినిలు వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాసవి వనిత క్లబ్ అధ్యక్షులు గెల్లి లక్ష్మీనర్సింహారావు, లక్ష్మి ప్రసన్న, వాసవి క్లబ్‌కోశాధికారి తాళ్లూరి శ్రీనివాస్, జూలూరు అశోక్, మాజీ అధ్యక్షులు కందిబండ శ్రీనివాస్, ఊటుకూరు నటరాజ్, పాల్వాయి గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

## సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యాంకుమార్

హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 5 ప్రభాతవార్త

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యాంకుమార్ అన్నారు. బుధవారం పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్‌తో కలిసి హుజూర్‌నగర్ కోర్టు ప్రాంగణంలో మొక్కలు నాటిన అనంతరం మాట్లాడుతూ సృష్టిలో సమస్త జీవకోటి మనుగడకు పర్యావరణం ఎంతో దోహదపడుతుందని ఆయన అన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించుకోకపోతే జీవకోటి మనుగడ ప్రశ్నార్థకంగా మారే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ప్రతి పౌరుడు తమ ఇంటి పరిసరాల్లో కనీసం ఒక మొక్కను నాటి దాన్ని పరిరక్షించుకోవడానికి ప్రయత్నించాలన్నారు. జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ మా ట్లాడుతూ జీవిత కాలంలో కొంత మంది స్వార్థంతో అడవులు నరికివేయడం, చెరువులు, వాగులు, కాలువలను ఆక్రమించుకొని అక్రమ నిర్మాణాలు చేపడుతున్న కారణంగా పర్యావరణానికి తీవ్ర విఘాతం ఏర్పడి అనేక దుష్పలితాలు చూడాల్సి వస్తుందన్నారు. భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకొని అలాంటి చర్యలను నియంత్రించాల్సిన అవసరం పౌరులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, , మున గపాటి గోపీనాథ్, జుట్టుకొండ సత్యనారాయణ, దాసరి మోహన్, మండల న్యాయసేవా సంస్థ సిబ్బంది శ్యాంకుమార్, సుశీల, జూనియర్, సీనియర్ కోర్టుల మరియు అదనపు జిల్లా కోర్టు సిసిబ్బంది, పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం

మేళ్లచెరువు జూన్ 5 ప్రభాతవార్త



స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో బుధవారం మాస శివరాత్రి సందర్భంగా శివ పార్వతుల కళ్యాణ మహోత్సవ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. గణపతి ఆరాధన, పుణ్యాహవచనం, వివిధ పుష్పమాలలతో అలంకరణ, పట్టు వస్త్రాల సమర్పణ, మాంగల్య ధారణ, జీలకర బెల్లం, తలంబ్రాలు, హారతులు, అన్నప్రసాద వితరణ, గుడి సేవలు, విశేష అర్చనలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శాగంరెడ్డి శంభిరెడ్డి, కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

# నీట్‌లో ప్రతిభ చాటిన ఎడ్ల సాయి దిశ్విత

హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 5 ప్రభాతవార్త



దేశవ్యాప్తంగా వైద్య విద్య కోర్సుల్లో ప్రవేశం కోసం నిర్వహించే నీట్ (నేషనల్ ఎలిజిబిలిటి కం ఎంట్రన్స్ టెస్ట్) యుజి ఫలితాలలో హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన ఎడ్ల సాయి దిశ్విత 657 మార్కులతో ప్రతిభ చాటింది. బయాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్ట్‌లతో మొత్తం 720 మార్కులకు నిర్వహించిన నీట్ ఎంట్రన్స్‌లో 98.97 శాతం ఎస్సీ కేటగిరిలో 491వ ర్యాంక్ సాధించింది. తమ కుమార్తె నీట్ ఎంట్రన్స్ లో ప్రతిభ కనబరచడం పట్ల తల్లిదండ్రులు గోపయ్య, శారద హర్షం వ్యక్తంచేశారు.

# నాణ్యమైన విత్తనములను కొనుగోలు చేయాలి

మేళ్లచెరువు జూన్ 5 ప్రభాతవార్త

మండలంలోని వెల్లటూరు కాలనీలో బుధవారం జరిగిన రైతుల సమావేశంలో మండల వ్యవసాయాధికారి పెద్ది శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ రైతులంతా పతి ్త, వరిధాన్యం విత్తనాలు, చిరు ధాన్యాల విత్తనాలు కొనుగోలు చేసే ముందు నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకోవాలని కోరారు. వ్యవసాయశాఖ నుండి లైసెన్స్‌లు పొందిన దుకాణముల డీలర్ల వద్ద నుండి కొనుగోలు చేయాలన్నారు. తప్పనిసరిగా విత్తనముల ప్యాకెట్లకు, బస్తాలకు సీలు చేసి ఉండాలని, దుకాణంలో ఖరీదు చేసిన విత్తనాలకు బిల్లులు పొందాలని, అట్టి బిల్లులను పంట కాలం పూర్తయ్యే వరకు ఇంట్లో దాచుకోవాలని కోరారు. అధిక దిగుబడులు పొందడం కోసం, విత్తన ముల కొనుగోలులో అనేక జాగ్రత్తలు పాటించాలని, వ్యవసాయశాఖ సలహాలను, సూచనలను, వ్యవసాయశాఖ సేవలను ఉపయోగించుకోవాలని, ప్రతినిత్యం అన్ని గ్రామాల రైతులకు వ్యవసాయశాఖ అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉంటామని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, రైతు సంఘాల నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# కందులవారిగూడెంలో కూటమి విజయోత్సవం

నేరేడుచర్ల జూన్ 5 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన ఎన్నికలలో కూటమి అత్యధిక స్థానాల్లో విజయం సాధించడం పట్ల నేరేడుచర్ల మండలం కందులవారిగూడెంలో విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పాల్వాయి రమేష్, పట్టణ అధ్యక్షులు పొనుగోటి జంగారావులు ముఖ్య అతిధులుగా హాజరుకాగా గ్రామంలో ప్రదర్శన నిర్వహించి పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు బొలిశెట్టి లింగయ్య, పల్ల సైదులు, అత్తి రామసైదులు, ఇండ్ల సైదులు, పొలిశెట్టి నాగరాజు, బైరెడ్డి రవి, అలిశెట్టి రమేష్, ఇండ్ల శివ, అత్తి గౌతమ్, నర్సింహ, బైరెడ్డి బక్కిరెడ్డి, జనసేన పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు వెంకటరెడ్డి, బిజెపిపార్టీ గ్రామ శాఖ అధ్యక్షురాలు బొలిశెట్టి దేవి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ వైద్యులపై దాడులను అరికట్టి, చట్ట బద్ధత కలిపించాలి



**శాలిగౌరారం ప్రభాతవార్త:**
ఏళ్ల తరబడి రాత్రినక పగలనక గ్రామీణ ప్రాంతంలో గ్రామీణ వైద్యులు వైద్య సేవలు అందిస్తున్నామని, తమపై దాడులను చేయడాన్ని అరికట్టాలని జిల్లా సీనియర్ గ్రామీణ వైద్యులు వీపూరి పరాంకుశం ఆందోళన వ్యక్తం చేశారు. శాలిగౌరాంలో మండల గ్రామీణ వైద్యుల సర్వ సభ్య సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశంలో పరాంకుశం మాట్లాడుతూ.. ఐఎంఏ డాక్టర్ల దగ్గర ఐదు ఆరు సంవత్సరాలు శిక్షణ తీసుకొని మారుమూల గ్రామంలో వైద్య సౌకర్యం లేని గ్రామంలో డబ్బులు ఇచ్చినా ఇవ్వకున్నా వారికి ప్రథమ చికిత్సలు అందిస్తూ అవసర అయినప్పుడు ఐఎంఏ డాక్టర్ల వద్దకు పంపిస్తూ అనారోగ్యం భారీ నుండి కాపాడుతున్నామన్నారు. గ్రామీణ ప్రాంతంలో పేద ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందిస్తున్నందుకు గ్రామ ప్రజలు మమ్మల్ని డాక్టర్లుగా పిలవబడుతున్నాము. కానీ మేము డాక్టర్లము కాము గ్రామీణ వైద్య సేవకులం మాత్రమమే అన్నారు. ఐఎంఏ డాక్టర్లు మాకు గురువులని మేము వారి శిషుల్యం అన్నారు. తెలంగాణ మెడికల్ కౌన్సిల్ వారు గ్రామీణ వైద్యులపై దాడులు నిలిపివేయాలని, ప్రభుత్వం గ్రామీణ వైద్యులకు చట్ట బద్ధత కలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు దునక వెంకన్న, బండారు ధనుంజయ, మండల అధ్యక్షులు మాదు వెంకన్న, మహేష్, సీహెచ్.అశోక్, నర్సింహాచారి, శీలం శంకర్, వెంకట నర్సయ్య, దామెర్ల శ్రీనివాస్, దొనకొండ అంజి తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డిని కలిసిన మోత్కూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు



**మోత్కూర్,ప్రభాతవార్త:**
భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణన కుమార్ రెడ్డిని మోత్కూరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండగోని రామంద్రు గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం మోత్కూర్ మున్సిపాలిటీ కానంరగెస్ పార్టీ నాయకులు కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మందుల సురేష్, బయ్యని రాజు, జంగా నాగయ్య, మెంట నాగేష్, పట్టురి అంజయ్య, ఉయ్యాల అంజయ్య, అలకుంట్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటుదాం

## -పర్యావరణాన్ని కాపాడుదాం

**హుజూర్‌నగర్‌రూరల్ జూన్ 5 ప్రభాతవార్త**




ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని వాసవి వనితాక్లబ్ అధ్యక్షురాలు పబ్బతి స్రవంతి అన్నారు. బుధవారం ప్రపంచ పర్యావరణ దినో త్సవం సందర్భంగా హుజూర్‌నగర్ వాసవి క్లబ్ వనితా లెజెండ్ ఆధ్వర్యంలో మొక క్లు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్రవంతి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటడం వల్ల వర్షాలు సమృద్ధిగా కురవడంతోపాటు పర్యావరణాన్ని కాపాడుకోవచ్చన్నారు. ఈ కార్య క్రమంలో వాసవి వనితాక్లబ్ సెక్రటరీ చేపూరి వాణి, కోశాధికారి తమ్మన సుజాత తదితరులు పాల్గొన్నారు.

## లైంగిక దాడికి పాల్పడిన ఇరువురు వ్యక్తులకు 14 రోజుల రిమాండ్

**నేరేడుచర్ల జూన్ 5 ప్రభాతవార్త**
మానసిక వికలాంగురాలిపై లైంగిక దాడికి పాల్పడిన ఇరువురు వ్యక్తులకు హుజూర్‌నగర్ కోర్టు 14 రోజుల రిమాండ్ విధించినట్లు నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్‌నాయక్‌బుధవారం సాయంత్రం తెలిపారు. నేరేడుచర్ల మండలం లాల్‌లక్ష్మీపురం గ్రామంలో మానసిక వికలాంగురాలిపై లైంగిక దాడి జరిపిన అదే గ్రామానికి చెందిన వానరాశి రాములు (64), యడవెల్లి యాదగిరి (64) ఇరువురిని అరెస్ట్ చేసి హుజూర్‌నగర్ కోర్టునందు హాజరు పరచగా, కోర్టు 14రోజుల రిమాండ్ విధించినట్లు ఎస్ఐ తెలిపారు.

## పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

**తుర్కపల్లి ప్రభాతవార్త:**



పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని డిఆర్డిఓ కృష్ణన్ అన్నారు. బుధవారం తుర్కపల్లి మండలం తిరుమలపూర్ గ్రామంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మోడీకొండలోని గుట్ట ప్రాంతంలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాలను శుభ్రపరచుకోవడంతో పాటు తడి, పొడి చెత్తను వేరు చేయడం, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని అన్నారు. కూలీలకు రోజుకు రూ.300 రావాలంటే కొలతల ప్రకారం పనులు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి, ఎంపీఓ వెంకటేశ్వర్లు, ఏపీవో నరసయ్య, ఈసీ యశోద, టీఏ భాస్కర్ నాయక్, పంచాయతీ కార్యదర్శి జ్యోతి, ఫీల్డ్ అసిస్టెంట్ షేక్ హుస్సేన్, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**తుర్కపల్లి ప్రభాతవార్త:**
తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2013–14 సంవత్సర పదవ తరగతి విద్యార్థులు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు చదువు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అనంతరం వారు చదువుకున్న కాలమునాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అందం వెంకటరెడ్డి, సుజాత, విజయలక్ష్మి, మనీ, షఫీ దిన్, రవీందర్, శ్రీనివాస్, వాసాలమర్రి, కొండాపురం, శ్రీనివాస్పురం, ధర్మారం, వీరారెడ్డిపల్లి, ఇబ్రహీంపూర్ గ్రామాలకు చెందిన పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



# తుంగతుర్తి వార్త

తిరుమలగిరి, మోత్కూర్, శాలిగౌరారం, అడ్డగూడూరు, నాగారం

## నీట్ ఫలితాల్లో ఆదర్శ పాఠశాల విద్యార్థినికి స్టేట్ ర్యాంక్

**నాగారం, జూన్ 5, ప్రభాతవార్త :**



మంగళవారం ప్రకటించిన నీట్ ఫలితాల్లో నాగారం మండల పరిధి లోని పసునూరు ఆదర్శ పాఠ శాల చెందిన విద్యార్థిని శిగా గౌతమి 720కి గాను 512 మార్కులు సాధించి స్టేట్ ర్యాంక్ సాధించింది అని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ కుంట రమేష్ తెలిపారు. నీట్‌లో రాష్ట్రస్థాయిలో ర్యాంక్ సాధించడం గర్వించదగ్గ విషయమని ఆయన అన్నారు.

## చామల కిరణ్ కుమార్ గెలుపుకి కృషి చేసిన కార్మికులకు కృతజ్ఞతలు

**నాగారం, జూన్ 5, ప్రభాతవార్త :**




కాంగ్రెస్ పార్టీ నుండి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసి అత్యధిక మెజారిటీతో గెలుపొందిన చామల కిర ణ్ కుమార్ రెడ్డి గెలుపుకై కృషి చేసి న కార్మికులకు కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ఐఎన్‌టియుసి కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఆలకుంట్ల బాలకృష్ణ బుధవారం పత్రికా ప్రకటనలో తెలిపారు. పార్లమె ంట్‌లో కార్మికుల కనీస వేతన చట్టం అమలుపై పోరాడి కార్మికులకు న్యాయం చేస్తారని అశాభావం వ్యక్తం చేస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించిందని అన్నారు.

## కూన్‌రెడ్డి యశోదమ్మ కుటుంబాన్ని పరామర్శించిన వర్రా వెంకట్ రెడ్డి



**పెద్దవూర, జూన్ 5 ప్రభాతవార్త:**
మండలంలోని పెద్దగూడెం గ్రా మానికి చెందిన కూన్‌రెడ్డి య శోదమ్మ బుధవారం మర ణిం చారు. ఈ విషయం తెలు సు కు న్న హాలియా మున్సిపల్ బీఆర్ఎస్ కౌన్సిలర్ ఫ్లోర్ లీడర్ న ల్లగొండ జిల్లా మున్సిపల్ కౌన్సిలర్స్ ఫోరం చైర్మన్ వర్రా వెంకట్‌రెడ్డి ఆమె భౌతికకాయానికి పూలమాలవేసి నివాలళుర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. వారి వెంట నాయకులు, అభి మానులు తదితరులు పాల్గొన్నారు.



## రాజాపేటలో మాస శివరాత్రి సందర్భంగా రుద్రాభిషేకం

రాజాపేట ప్రభాతవార్త:



మండల కేంద్రమైన రాజాపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో బుధవారం పరమశివుడికి రుద్రాభిషేకం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్వస్తి శ్రీ క్రోధి నామ సంవత్సర వైశాఖ బ! చతుర్దశి మాసశివరాత్రి సందర్భంగా శ్రీ రామకృష్ణ సాయి మందిరం భజన మందిరంలో సాయంత్రం 6 గంటలకు రుద్రాభిషేకములు పంచామృతాభిషేకములు, ఫలరసాభిషేకములు, విశేష అభిషేకములు ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ నిర్వహించారు. గౌటె లక్ష్మణ్ పద్మ, రంగ నర్సింలు భాగ్య, నాళ్ల శేఖర్ పద్మ దంపతులు పూజల్లో పాల్గొన్నారు. భక్త మహాశయులు సాంప్రదాయ దుస్తులు ధరించి స్వామివారి అభిషేకములో పాల్గొన్నారు. తీర్థ ప్రసాదములు తీసుకొని భోళాశంకరుని కృపకు పాత్రులయ్యారు. పూజ నిర్వహణ ప్రసాదం దాత రంగ నరసింహులు భాగ్య దంపతులు అందజేశారు. భక్తులు అధిక సంఖ్యలో అభిషేక పూజలో పాల్గొన్నారు. సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం వేద ఆశీర్వచనం చేసి ఆలయ అర్చక స్వాములు తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఆటోని ఢీకొట్టిన పాల వ్యాను

-ముగ్గురికి తీవ్ర గాయాలు ఒకరి పరిస్థితి విషమం

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:



మండల పరిధిలోని రాయగిరిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆటోను పాల వ్యాను ఢీ కొట్టిన సంఘటన బుధవారం రాయగిరిలో చోటుచేసుకుంది. గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం యాదగిరిగుట్ట మండలం పెద్ద కందుకూరు గ్రామానికి చెందిన సీసా నరసింహులు తల్లి ప్రమీల, భార్య నవ్యతో కలిసి చికిత్స నిమిత్తము మున్నా ఆటోలో భువనగిరి ఆస్పత్రికి వెళుతుండగా రాయగిరి సమీపంలో ఎదురుగా వస్తున్న పాల వ్యాను ఆటోను ఢీ కొట్టిన సంఘటనలో ఆటోలో ప్రయాణిస్తున్న నరసింహ, ప్రమీల నవ్య, డ్రైవర్ మున్నాలకు తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం భువనగిరి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి 108 సహాయంతో తరలించారు. నరసింహులు పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. పాల వ్యాను మరొక వాహనాన్ని ఓవర్ టేక్ చేస్తుండగా ఆటోను ఢీ కొన్నట్లు స్థానికులు తెలిపారు. సమాచారం అందుకున్న భువనగిరి రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## భువనగిరి ఎంపీని కలిసిన బీబీనగర్ నేతలు

బీబీనగర్, జూన్ 5 ప్రభాతవార్త



భువనగిరి నియోజకవర్గం నుంచి 2.22 లక్షల పైచిలుకు ఓట్ల మెజార్టీతో అఖండ విజయం సాధించిన ఎంపీగా ఎన్నికైన చామల కిరణ్ కుమార్ రెడ్డిని బుధవారం జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ స్థాయి సంఘం చైర్మన్, జెడ్పీటీసి గోళి ప్రణీత పింగల్‌రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గోళి పింగల్‌రెడ్డి, నారగోని మహేష్‌గౌడ్, పింగల్ అన్న సేవాదల్ టీం కాసుల రఘునందన్‌గౌడ్, ఎండి.మోయిన్, తుమ్మల నర్సింహారెడ్డి, కాసుల అజయ్‌కుమార్‌గౌడ్ తదితరులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.

## ఎంసెట్, నీట్ పరీక్షల్లో సత్తా చాటిన రంగా భార్గవ్ రాజు గౌడ్

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండల కేంద్రంలోని సామాన్య కుటుంబానికి చెందిన రంగ భార్గవ్ రాజు గౌడ్ ఎంసెట్ నీట్ ప్రవేశ పరీక్షల్లో అత్యుత్తమ ర్యాంకు సాధించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు. రంగ నరసింహులు భాగ్య దంపతుల కుమారుడైన రంగ భార్గవ్ రాజు గౌడ్ ఎంతో శ్రమించి పట్టుదలతో అనుకున్న లక్ష్యాన్ని సాధించాడు. ఎంసెట్లో 4000 ర్యాంకు, నీట్‌లో 626 మార్కులు సాధించి అందరి ప్రశంసలు పొందాడు. పేద సామాన్య కుటుంబంలో జన్మించిన ఆయన తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా సరస్వతీ పుత్రునిగా నిరూపించుకున్నాడు. సెలవుల సమయంలో ఇంటికి వచ్చిన సందర్భాల్లో తమ తల్లిదండ్రులు చేస్తున్న వృత్తిలో హోటల్‌లో సాయం చేస్తాడు. తల్లిదండ్రుల నమ్మకాన్ని, తన లక్ష్యాన్ని సాధించిన రంగ భార్గవ్ రాజు గౌడ్ సొంత గ్రామమైన పాము కుంటకు, రాజాపేట మండలానికి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చాడు. ఎందరో సామాన్య పేద కుటుంబాలకు ఉత్తమ విద్యార్థి ఆదర్శ ప్రాయ దయ్యాడు. లక్ష్మీ కటాక్షం లేకున్నా సరస్వతీ కటాక్షం ఉంటుందని మట్టిలో మాణిక్యమైన రంగ నర్సింలు, భాగ్య దంపతుల కొడుకు మరోసారి నిరూపించాడు. రాజాపేట మండల జర్నలిస్టు అధ్యక్షుడు ఉప్పల రమేష్, అన్ని పార్టీల నాయకులు, యువకులు, ఉపాధ్యాయుల సంఘాల వారు, ఉద్యోగస్తులు పలువురు ప్రముఖులు అభినందించారు.

## పర్యావరణ పరిరక్షనే భవిష్యత్ తరాలకు అందించే ఆస్తి

-పర్యావరణ పరిరక్షణ ప్రేమికుడు మార్త జగదీష్

**రాజాపేట ప్రభాతవార్త:** పర్యావరణ పరిరక్షణ భవిష్యత్తు తరాలకు ఇచ్చే ఆస్తి అని పర్యావరణ పరిరక్షణ ప్రేమికుడు, ప్రముఖ వ్యాపారి, దాత, ఆధ్యాత్మిక చింతనగల మార్త జగదీశ్వర్ అన్నారు. బుధవారం పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా సంవత్సరానికి కనీసం రెండు మొక్కలు నాటి సంరక్షించాలని కోరారు. జన్మదినం వివాహ దినోత్సవం లాంటి కార్యక్రమాల రోజున మొక్కలు నాటి వృక్ష సంపదను పెంచుకోవాలన్నారు. ఇలా ప్రతి ఒక్కరూ హరిత విప్లవంలో పాల్గొనాలని, కలిగే ప్రయోజనాలను వివరించారు. ప్లాస్టిక్ వినియోగం పూర్తిగా తగ్గించుకోవాలని, పర్యావరణ పరిరక్షణ లేకపోవడంతో వర్షాలు, ఉష్ణోగ్రతలు వస్తున్నాయన్నారు. జాగ్రత్తలు తీసుకోకపోతే మున్ముందు మరింత ఉపద్రవం వచ్చే అవకాశాలు ఉన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పర్యావరణ పరిరక్షణతో వ్యక్తి జీవనశైలి, వినియోగ నిర్వహణ ఉంటుందన్నారు. తమ వంతు బాధ్యతలో భాగంగా శ్రీ రామకృష్ణ సాయి మందిరం ఆలయ ఆవరణలో సుమారు 100 పూల పండ్ల మొక్కలు పెంచుతున్నట్లు దీంతో వాతావరణంలో మార్పులతో పాటు ఆలయమునకు అవసరమయ్యే పూలు, పండ్లు అందుతున్నట్లు చెప్పారు.

## టీఎస్ ఐసెట్ ప్రశాంతంగా ప్రారంభం

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 5 ప్రభాతవార్త :

2024-25 విద్యాసంవత్సరానికి ఎంబీఏ, ఎంసీఏ ప్రవేశాలు పొందడానికి నిర్వహించు టీజీ ఐసెట్-2024 ప్రవేశ పరీక్ష బుధవారం ప్రశాంతంగా ప్రారంభమైనట్లు ఐసెట్ కన్వీనర్ ఆచార్య ఎస్.నరసింహచారి ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం ఉదయం మొదటి సెషన్‌లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని ఎంపిక చేసిన 115పరీక్షా కేంద్రాల్లో మొత్తం 28,931మంది విద్యార్థులు నమోదు చేసుకోగా 25,982మంది హాజరైనట్లు తెలిపారు. అదేవిధంగా మధ్యాహ్నం జరిగిన రెండవ సెషన్‌లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని ఎంపిక చేసిన 116పరీక్షా కేంద్రాల్లో మొత్తం 28,969మంది విద్యార్థులు నమోదు చేసుకోగా 26,298మంది హాజరైనట్లు, ఈనెల 6వ తేదీ ఉదయం సెషన్‌తోప్రవేశ పరీక్ష పూర్తవుతుందని ఆయన తెలిపారు. వరంగల్ రీజియన్‌లోని వరంగల్, నర్సంపేటలోని 8సెంటర్‌లలో ఐదవ తేదీ ఉదయం మొదటి సెషన్‌లో మొత్తం 1554విద్యార్థులు నమోదు చేసుకోగా 1446హాజరైనట్లు, అదేవిధంగా మధ్యాహ్నం జరిగిన రెండవ సెషన్‌లో మొత్తం 1554విద్యార్థులు నమోదు చేసుకోగా 1462మంది హాజరైనట్లు ఆయన తెలిపారు.



## కార్పోరేట్ కళాశాలలో విద్యార్థుల ప్రవేశానికి ఉత్తర్వులు జారీ

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

కార్పోరేట్ కళాశాలలో విద్యనభ్యసించేందుకు ఎంపికైన పదిమంది విద్యార్థిని విద్యార్థులకు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ఉత్తర్వులు జారీచేసినట్లు షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి కె.దయానంద రాణి తెలియచేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ 2024-25 విద్యాసంవత్సరానికి గాను జనగామ జిల్లాలోని కార్పోరేట్ ఇంటర్మీడియట్ కళాశాలలో జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధిశాఖ ద్వారా ప్రవేశం పొందుటకు ప్రభుత్వ పాఠశాలలో చదివి, 10వ తరగతిలో 7.0జీపీఏ ఆపై ఫలితాలు సాధించిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనార్టీ, వికలాంగులకు సీజీజీ ఆన్‌లైన్ ఆటోమెటిక్ సిస్టమ్ ద్వారా ఎంపికైన విద్యార్థులకు బుధవారం జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా వివిధ కార్పోరేట్ కళాశాలల అలాట్మెంట్ ఆర్డర్స్‌ను ఎంపికైన పదిమంది విద్యార్థిని విద్యార్థులకు అందచేశారని షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి కె.దయానంద రాణి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన శాఖ అధికారి బి.రవీందర్, తదితరులు పాల్గొన్నారు.





## ఆర్ట్స్ కాలేజీ ఎన్‌సీసీ ఆర్మీ క్యాడెట్స్ ర్యాలీ

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 5 ప్రభాతవార్త :

ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఎన్‌సీసీ ఆర్మీ క్యాడెట్స్ పదవ తెలంగాణ బెటాలియన్ తరఫున యుఎన్ఈపీ పిలుపు మేరకు బీట్ ది ప్లాస్టిక్ పొల్యూషన్ కార్యక్రమాన్ని ర్యాలీ రూపంలో నిర్వహించారు. ఈ ర్యాలీ ఆర్ట్స్ కళాశాల నుంచి ప్రారంభమై జిల్లా కలెక్టరేట్ నుంచి అదాలత్ అక్కడినుంచి కళాశాలకు ర్యాలీగా ఎన్‌సీసీ క్యాడెట్స్ ప్లాస్టిక్ వల్ల పర్యావరణానికి కలిగే ముప్పు గురించి స్లోగన్స్ రూపంలో నినాదించుకుంటూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ఎన్‌సీసీ అధికారి లెఫ్టినెంట్ డాక్టర్ స్వామి శాడ అధ్యక్షత వహించి మాట్లాడుతూ రాబోయే తరాలకు మనం ఇప్పుడు అనుభవించే ప్రకృతి వనరులను అందించాలంటే వాటిని రక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, భావితరాలను దృష్టిలో ఉంచుకుని పర్యావరణ హానికారి అయిన ప్లాస్టిక్‌ను పూర్తిగా నివారించినప్పుడే మనం భూమిని పర్యావరణాన్ని రక్షించిన వారం అవుతామని, అందుకే సమాజంలో అవగాహన కల్పించడం కోసం ఎన్‌సీసీ క్యాడెట్స్ పదవ తెలంగాణ బెటాలియన్ తరపున ర్యాలీ తీయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ నాగయ్య, ఇతర ఉపాధ్యాయులు పీఏ భాష ఎన్‌సీసీ పదవ బెటాలియన్ క్యాడెట్ ఎస్‌యుఓ రాజ్‌కుమార్, భావన, ప్రవీణ్; నితిన్, కిరణ్, అనూష, స్రవంతి, బాబా, వినీత్, సిద్దు తదితరులు పాల్గొన్నారు.



# ఉత్కంఠ రేపుతున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఫలితం









**మొదటి పేజీ తరువాయి**

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ శాతం 72.44 నవెూద్యైంది. మొత్తం 52 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. మూడు ఉమ్మడి జిల్లాల్లో 605 పోలింగ్ స్టేషన్లలో నమోదైన ఓట్లను మూడు విడతలుగా లెక్కించే విధంగా ఏర్పాటు చేశారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 3.30 నిమిషాల వరకు బ్యాలెట్ బండిల్స్ కట్టె ప్రక్రియ చేపట్టారు. అనంతరం ఆ కట్టలను లెక్కించే పని ప్రారంభించారు. మొదటి ప్రాధాన్య ఓట్ల లెక్కింపుతో పాటు చెల్లని ఓట్లను మొదట తొలిగిస్తారు.

## లెక్కింపు ప్రక్రియ ఇలా...

నల్లగొండలోని వేర్ హౌసింగ్ గోదాములోని 4 హాల్స్‌లో మొత్తం 96 టేబుల్స్ ఏర్పాటు చేశారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్లను కూడా కలిపి లెక్కిస్తారు. 24 గంటల పాటు ఓట్ల లెక్కింపు చేపట్టేందుకు దశల వారీగా సిబ్బంది పనిచేయనున్నారు. ఒక్కో షిఫ్ట్‌లో 900 మంది సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. మొత్తం 2800 వేల మంది సిబ్బంది బ్యాలెట్ ఓట్ల లెక్కింపు ప్రక్రియ కోసం సిబ్బందిని నియమించారు. మొత్తం పోలైన ఓట్లు గలవు. తొలి ప్రాధాన్యత ఓట్లు పూర్తయ్యేసరికి అభ్యర్థుల వారీగా పోలైన ఓట్లపైన, గెలుపు కోటాపైన స్పష్టత వస్తుంది. అప్పటికీ ఏ అభ్యర్థి గెలుపు కోటా ఓట్లు సాధించలేకపోతే ఎలిమినేషన్ ప్రక్రియను మొదలుపెడతారు. తొలి ప్రాధాన్యత ఓట్లలో అతి తక్కువ ఓట్లు వచ్చిన అభ్యర్థి నుంచి ఎలిమినేషన్ రౌండ్‌ను ప్రారంభిస్తారు. ఆయనకు బ్యాలెట్‌లో పడిన ద్వితీయ ప్రాధాన్యత ఓట్లను ఆయా అభ్యర్థులు వారీగీ పంచుతూ వస్తారు. ఇలా ఒక్కో అభ్యర్థిని కిందినుంచి పైకి ఎలిమినేట్ చేస్తూ కౌంటింగ్ కొనసాగిస్తారు. ఈ క్రమంలో ఏ అభ్యర్థకైనా గెలుపు కోటా ఓట్లు వస్తే అక్కడితో కౌంటింగ్‌ను నిలిపివేసి విజేతను ప్రకటిస్తారు. అయితే మొత్తం 52 మంది బరిలో ఉండడంతో ఎలిమినేషన్ ప్రక్రియ సుదీర్ఘంగా కొనసాగే అవకాశం ఉంది. కిందటిసారి ఎలిమినేషన్ రౌండ్‌కే 44 గంటల సమయం పట్టింది. ద్వితీయ ప్రాధాన్యత ఓట్లలోనూ విజేత తేలకపోతే తృతీయ ప్రాధాన్యత ఓట్లను కూడా లెక్కించనున్నారు. కానీ ఇంతవరకు తృతీయ ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు జరిగిన దాఖలాలు లేవనే చెప్పవచ్చు.

### కౌంటింగ్ కేంద్రం దగ్గర 144 సెక్షన్ అమలులో ఉంది: కలెక్టర్ హరిచందన దాసరి

వరంగల్ - ఖమ్మం - నల్లగొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఉప ఎన్నిక కౌంటింగ్ కొనసాగుతోందని ఒక్కో రౌండ్‌లో 48 వేల ఓట్ల లెక్కింపు జరుగుతుందని రిటర్నింగ్ అధికారి హరిచందన తెలిపారు. ఏడు రౌండ్లలో మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు పూర్తయ్యే అవకాశం ఉందన్నారు. మొదటి ప్రాధాన్యత ఓట్లలో ఫలితం తేలకపోతే...రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు జరుగుతుందన్నారు. అధికారులు కౌంటింగ్ కేంద్రం వద్ద మూడంచెల భద్రత ఏర్పాటు చేశారు. 144 సెక్షన్ అమలు చేస్తున్నారు. కౌంటింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి హరిచందన ప్రకటించారు. 144 సెక్షన్ అమలులో ఉన్న కారణంగా పార్టీల నేతలు, కార్యకర్తలు, అభిమానులు ఎవరూ కౌంటింగ్ కేంద్రం దగ్గర గుమికూడవద్దని ఎస్పీ చందన దీప్తి ఆదేశించారు. కౌంటింగ్ పూర్తయ్యే వరకు అందరూ సహకరించాలన్నారు. ఇంకా కోనసాగుతున్న 96 వేల ఓట్ల మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు, చెల్లని ఓట్లు వేరు చేసే ప్రక్రియ, మిగిలిన 2 లక్షల 40 వేల 13 ఓట్ల లెక్కింపుకు రేపు ఉదయం వరకఉ పట్టనున్న సమయం. 96 వేల ఓట్లలో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నతో పోటీ పడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి. భారీగా నమోదవుతున్న చెల్లని ఓట్లు. కాంగ్రెస్ అభ్యర్థ తీన్మార్ మల్లన్న అధిక్యం, ఇప్పటివరకు లెక్కించిన ఓట్లలో తీన్మార్ మల్లన్న లీడ్, సెకండ్ ప్లేస్ లో బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి, లీడ్‌లో ఉన్న మల్లన్న, ఈ ట్రెండ్స్ ఇలానే కొనసాగుతుయాని తీన్మార్ మల్లన్న అభిప్రాయం వ్యక్తం చేశారు.

# ప్రత్యర్ధి అంచనాలను తలకిందులు చేసిన చామలకిరణ్‌కుమార్‌రెడ్డి

-మూడవ స్థానానికి పడిపోయిన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి

-ద్వితీయ స్థానానికి పోటీపడ్డ బీజేపీ అభ్యర్థి

-రికార్డు స్థాయిలో కాంగ్రెస్ విజయం

-ఎమ్మెల్యేలను అభినందించిన సీఎం రేవంత్‌రెడ్డి



**భువనగిరి, ప్రభాతవార్త :** ప్రత్యర్ధి అంచనాలను తలకిందులు చేస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్ది చామల కిరణ్‌కుమార్‌రెడ్డి రికార్డు స్థాయి విజయాన్ని కొట్టేశారు. నియోజకవర్గంలో పరిధిలో 7 అసెంబ్లీ స్థానాలు ఉన్నప్పటికి టీఆర్ఎస్ అధినేత కేసిఆర్, బీజేపీ అగ్రనేతలు సుడిగాలి పర్యటనలు చేస్తూ తమ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం విస్తృతంగా ప్రచారం చేసినప్పటికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి, జిల్లా మంత్రుల ఆశీస్సులతో పాటు నియోజకవర్గం పరిధిలోని ఎమ్మెల్యేల అండదండలను నమ్ముకుని ప్రచారంలోకి దూసుకుని వెళ్ళారు. ప్రధానంగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ బాధ్యతలను మీద వేసుకుని తానే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తరహాలో అందివచ్చిన ఏ ఒక్క అవకాశాన్ని వదులుకోకుండా సునాయస విజయం సాధించేందుకు చేసిన ఎత్తుగడలు ఫలించాయి. ప్రధానంగా తుంగతుర్తి నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్ది ద్వితీయ స్థానంలో నిలవగా .. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన చామల కిరణ్‌కుమార్‌రెడ్డి సొంత నియోజకవర్గం కావడంతో 63,409 ఓట్ల ఆధిక్యాన్ని సాధించారు. అలాగే ఇబ్రహీంపట్నంలో 3,969, మునుగోడు నియోజకవర్గంలో 53,706, భువనగిరిలో 10,273, నకిరేకల్ నియోజకవర్గంలో 37,683, ఆలేరులో 15,260, జనగామ నియోజకవర్గంలో 31,200 ఓట్ల ఆధిక్యంతో సమీప బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌పై ఆధిక్యాన్ని సాధించారు. ఇదిలా ఉండగా ప్రభుత్వంపై ఇచ్చిన గ్యారెంటీ స్కీములను నమ్ముకుని మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి ప్రచార శైలిని ముందు వరుసలో ఉంచడంతో పాటు ప్రత్యర్ధి అంచనాలను తలకిందులు చేసే తరహాలో పక్కా ప్రణాళికతో ముందుకు పోయి కాంగ్రెస్ అభ్యర్ధి చామల కిరన్‌కుమార్‌రెడ్డి 2,29,270 ఓట్ల ఆధిక్యాన్ని సాధించేలా తోడ్పడ్డారు. చామల కిరణ్‌కుమార్‌రెడ్డి విజయానికి నియోజకవర్గం పరిదిలోని ఎమ్మెల్యేలు మల్‌రెడ్డి రంగారెడ్డి, వేముల వీరేశం, మందుల సామ్యేలు, కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, బీర్ల అయిలయ్యతో పాటు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు, స్థానిక ప్రజాప్రతినిధులు, నేతలు ప్రత్యేక దృష్టి సారించి అభ్యర్ధి గెలుపు కోసం పడ్డ శ్రమ కలిసి రావడంతో ఆ పార్టీ శ్రేణుల్లో సంబురాలు అంబురాలను అంటాయి. ఊహించిన తరహాలోనే రికార్డు స్థాయిలో మెజార్టీ సాధించిన విజయభేరీ మోగించిన కాంగ్రెస్ అభ్యర్ది చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అందుకు తోడ్పడ్డ ఎమ్మెల్యేలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

# గ్రూప్ I పరీక్ష పకడ్బందీగా నిర్వహించాలి



### పరీక్షా కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలి
### కలెక్టర్ ఎస్.వెంకట్రావు

**ప్రభాతవార్త, సూర్యాపేట:** జిల్లాలో జూన్ 9న నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష పారదర్శకంగా జరిగేలా పటిష్ట ఏర్పాటు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో టీఎస్పీఎస్సీ గ్రూప్-1 పరీక్షా నిర్వహణపై చీఫ్ సూపరిండిడెంట్లు, రూట్ అధికారులు, బయోమెట్రిక్ ఇన్విజిలేటర్లు, ఫ్లయిగ్ స్క్వాడ్స్‌లతో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు, అదనపు కలెక్టర్ సిహెచ్.ప్రియాంక, అదనపు ఎస్పీ ఎం.నాగేశ్వరరావుతో కలిసి సమావేశంలో నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జూన్ 9వ తేదీన ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 1:00 వరకు నిర్వహించనున్న గ్రూప్-1 పరీక్ష ప్రశాంత వాతావరణంలో పకడ్బందిగా నిర్వహించాలని సూచించారు. పరీక్షా కేంద్రాలలో దివ్యాంగుల కొరకు ప్రభుత్వ ఆదేశాల మేరకు సౌకర్యాలను కల్పించాలని సూచించారు. అదేవిధంగా స్ట్రాంగ్ రూం నుండి పరీక్షా కేంద్రానికి తిరిగి పరీక్షా కేంద్రం నుండి స్ట్రాంగ్ రూంకు ఎగ్జామ్ మెటిరియల్ తరలించడంలో అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. తదుపరి అదనపు ఎస్పీ నాగేశ్వరరావు మాట్లాడుతూ.. పరీక్షా కేంద్రాల వద్ద పోలీసులను విధులు నిర్వహిస్తారని, అలాగే అన్ని కేంద్రాలలో గస్తీ నిర్వహిస్తామని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిసిఈఓ వివి అప్పారావు, డిఈఓ అశోక్, ఎస్‌వీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కోఆర్డినేటర్ డాక్టర్ వెంకటేశ్, పరీక్షల విభాగం పర్యవేక్షకులు పద్మ రావు, అధికారులు పాల్గొన్నారు.

